ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 213

విజయవాడ, ఫిబ్రవరి 5, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

121842

పొడుగు జుట్టుపై మోజు

బొంబాయి, ఫిబ్రవరి 4— హిప్పీ ఎద్దలిలో పొడుగుపాటి జుట్టును అపురూపంగా పెంచుకున్న 15 సంవత్సరాల బాలుడు, 'బలవంతపు క్షౌరంతో' జుట్టు పోగొట్టుకున్న బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఉత్తర బొంబాయిలోని బాంద్రాలో నిన్న ఈ సంఘటన జరిగింది. త్యాగరాజన్ ముత్తువేలు అనే ఈ బాలుడిని ఇంట్లో పనిపాటులు చూసేందుకు నీలగిరి జిల్లా నుంచి ఒక వ్యాపారి నగరానికి తీసుకొని వచ్చాడు. పొడుగు జుట్టుపట్ల యజమాని అప్పుడప్పుడూ కిరసన లెలియజేస్తున్నప్పటికీ అతను జుట్టు పెంచుకుంటూనే వచ్చాడు. అయితే యజమాని బార్బర్‌ను పిలిపించి నున్నగా క్షౌరం చేయించాడు. ఆ బాధతో అతను ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ది కృష్ణా జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్
సర్వసభ్య సమావేశము

తే. 7-2-1975 శుక్రవారము సా॥ 3-00 గంటలకు విజయవాడ, గాంధీ నగరములోని శ్రీ వె॥ హనుమంతరాయ గ్రంథాలయంలో లారీ యజమానులకు ఎదురగుచున్న విషయములపై చర్చించి తగు నిర్ణయములు గైకొనబడును. కావ లారీ యజమానులందరూ తప్పక హాజరు కాగోరుచున్నాము.

లారీస్టాండ్, విజయవాడ-1.
ఫోన్స్: 77742 & 61230

కడియాల సాంబశివరావు,
జనరల్ సెక్రటరీ.

పంచాయతీరాజ్ చట్టం సవరణకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం: ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— పంచాయతీలు, జిల్లా పరిషత్తుల చట్టం సవరణలు ఆమోదించడానికి రాష్ట్ర లెజిస్లేచర్ ప్రత్యేక సమావేశం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు జూన్‌కు ముందుగా జరగవలసివున్నవికదా! అప్పటికి ఆ చట్టం సవరణలను శాసనసభ ఆమోదించకపోతే ప్రభుత్వం ఏమి చేయనున్నదీ విస్పష్టంగా ప్రకటించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జైపాల్‌రెడ్డి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పైవిధంగా చెప్పారు.

కోఆపరేటివ్ చట్టం సవరణలు ఆమోదించిన తర్వాత కూడా సహకార సంస్థలకు ఎన్నికలు జరపకపోవడంలో ప్రభుత్వం అభిప్రాయాల గురించి ప్రజలలో కొన్ని అనుమానాలు కలవని శ్రీ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.

పరిస్థితివిబట్టి ఆ తర్వాత ఈ సమస్యను పరిష్కరించగలమని మాత్రమే చెప్పగలమని, ఇంతకుమించి నిర్దిష్టంగా ప్రకటించజాలమని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీమతి ఈశ్వరీబాయి అడిగిన ప్రధానమైన ప్రశ్నకు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణదాస్ సమాధానం చెబుతూ పంచాయతీరాజ్ చట్టానికి సవరణలను లెజిస్లేచర్ వచ్చే సమావేశంలో ప్రతిపాదించగలమని తెలియజేశారు.

జూన్‌లో ఎన్నికలు జరిగేవరకు పంచాయతీరాజ్ సంస్థలను రద్దుచేయాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదా? అని శ్రీ జైపాల్ రెడ్డి ప్రశ్నించారు.

చట్టానికి సవరణలను ఎన్నికలకు ముందుగా ఆమోదించవలసి వుంటుందని మంత్రి చెప్పారు.

అయితే, ప్రజల ఉపాధానాల గురించి తానేమి చేయజాలనని. అయితే ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో జరపాలని ప్రభుత్వం ఆతురత చెందుతున్నట్టు మాత్రం తాను నిర్వంద్వంగా చెప్పగలనని శ్రీ లక్ష్మణదాస్ పేర్కొన్నారు

రాష్ట్రంలో గుర్రపు పందాలను తాను వ్యతిరేకినని, తగు సమయంచూచి నిషేధించే విషయం ఆలోచిస్తామని ముఖ్యమంత్రి అన్నారు

పార్యపుస్తకాల ముద్రణలో అవక తవకలపై దర్యాప్తు

అసెంబ్లీ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలన్న సూచన పరిశీలించగలనని స్పీకర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఇంటర్ మీడియెట్ విద్యార్థులకు ఇంగ్లీషు పాఠ్యపుస్తకాన్ని ముద్రించి సప్లయిచేయడంలో జరిగిన అలస్యాన్ని గురించి దర్యాప్తు చేసేందుకు అసెంబ్లీ సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటుచేయాలన్న శ్రీ ఎ. శ్రీరాములు సూచనను పరిశీలించడానికి స్పీకర్ శ్రీ రేదాం దశరథరామిరెడ్డి అంగీకరించారు.

ఈ అంశంపై స్వల్ప వ్యవధి ప్రశ్నకు విద్యా మంత్రి శ్రీ ఎం. పి. కృష్ణారావు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తిపడేందని శ్రీ శ్రీరాములు ఈ విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ప్రధానప్రశ్నకు జవాబు చెబుతూ మంత్రి, ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషు పాఠ్యపుస్తకాలు ఆలస్యంగా అందడం వల్ల ఇంగ్లీషు గద్యభాగంలో సుమారు 15 పాఠాలలో అరిటంటివి ఇంటర్ మీడియెట్ బోర్డు తొలగించిందని చెప్పారు.

పాఠ్యపుస్తకాల డాటియరణకు సంబంధించి కుంభకోణాలవంటి వ్యవహారాలు జరుగుతున్నాయని శ్రీ శ్రీరాములు ఆరోపణ చేశారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకునేంత వరకు పాఠ్యపుస్తకాల ముద్రణను వచ్చిన చెండర్లలో అతి తక్కువ చెండరును ఎందుకు ఆమోదించలేదని అయన ప్రశ్నించారు.

ఈ పుస్తకాలను మొదట 1969 లో ప్రవేశపెట్టడం జరిగిందని, మూడేండ్ల తరువాత వాటిని మార్చవలసి వున్నదని మంత్రి వివరించారు. ప్రభుత్వం నియమించిన ఒక కమిటీ 1974 మే నెలలో వ్రాసి ప్రతిని సమర్పించిందని. మే 27న చెండర్లు అందాయని. జులై 18న ఖరారుచేయడం జరిగిందని, అతి తక్కువ చెండరును ఆమోదించారని మంత్రి చెప్పారు.

పాఠ్యపుస్తకాల ముద్రణ ఆలస్యం అవగలదని ఊహించిన ఇంటర్ మీడియట్ బోర్డు విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా వాటి పాఠ్యపుస్తకాన్ని కొనసాగించవచ్చునని సూచించిందని తదనంతర ఆ విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి,

(మిగతా 4 వ పేజీలో)

పాఠ్య పుస్తకాల ప్రెస్‌లో తృటిలో ఘోరమైన అగ్నిప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— మింట్ కాంపౌండ్‌లోగల ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ప్రెస్‌లో నేడు అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక దళం సకాలంలో జోక్యం చేసుకోనిచో భయంకరంగా ఘోరమైన దుర్ఘటన తప్పిపోయింది.

ప్రింటింగ్ ప్రెస్ పెద్దకథానగా రాగిరం నిల్వచేసిన చోట తిల్వాడుమాసిన సుమారు నాలుగైదు గంటలు మంటలు కన్పించడంతో పరివాడు అగ్నిమాపక దళానికి తెలియజేశారు.

వెంటనే ఓటు అగ్నిమాపక దళాలు హుటాహుటిగా వచ్చాయి. ఎట్టకేలకు మూలకునుంచి వచ్చిన ఈ యంత్రాలు మంటలను నెమ్మదిగా అదుపులో కి తెచ్చాయి. యం లాపగాని, ఛవనానికిగాని నష్టం ఏమి జరగలేదు.

ఈ స్వల్ప ప్రమాదంలో నష్టం 3200 మేరకు వుంటుందని అంచనా.

అగ్నిమాపక దళాల డైరెక్టర్ శ్రీ నారాయణస్వామి ప్రమాదస్థితాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు ప్రెస్ డైరెక్టర్ శ్రీ టి.వి. రెడ్డి కూడా వున్నారు.

ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుగుతున్నది. అయితే మంటలను ఆర్పివేసిన అగ్నిమాపకదళం అనిచెప్పారు. నిర్లక్ష్యంగా పాలిసిను సిగరెట్టు ముక్కలి తగ్గ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు

శ్రీ మదన్ మోహన్‌దాస్ స్మృతి

జబల్‌పూర్, ఫిబ్రవరి 4— మధ్యప్రదేశ్ పరిశ్రమల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మదన్ మోహన్‌దాస్‌నిచే రెడ్డిపాడుమాసుననాలుగు గంటలకు మృతిచెందారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, తల్లి ఉన్నారు.

పత్తి కొనుగోలుపై మహారాష్ట్ర విధానం ఆంధ్రలో కూడా అమలు: చిలకలూరిపేట సభలో శ్రీ షిండే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

చిలకలూరిపేట, ఫిబ్రవరి 4— పత్తి కొనుగోలు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపిన పద్ధతిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు జరపడాన్ని రాష్ట్ర ప్రభుత్వం యోచించవచ్చునని కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన సభలో తెలిపారు. ప్రతి ఉత్పత్తిదారుల విషయం నిర్ణయసభలో ప్రసంగిస్తూ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయంలో ఇబ్బందులేమి వున్నట్లో తెలియదని, మహారాష్ట్ర ప్రయోగం గురించి రాష్ట్ర మంత్రి శ్రీ చొక్కారావు పరిశీలించదగునని ఆయన అన్నారు.

ప్రత్తి వాణిజ్యంలో మధ్య దళారీలను తొలగించడం అవసరమని, రైతులు, కూలీలకంటె ఈ దళారీలే హెచ్చులాభాలు పొందుతున్నారని శ్రీ షిండే చెప్పారు.

మహారాష్ట్రలో ప్రతి కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తాధిపత్యాన్ని స్థిరపరిచింది. అలాగే ఏకధరకాల ధరలు నిర్ణయించింది అని ఆయన తెలిపారు. ప్రత్తి ఉత్పత్తిదారుల సమస్యలను తాను పాదయాత్రలో అర్థం చేసుకున్నానని. అయితే సమస్యలను చూసి రైతులు భీతి చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. తాను, తనసహచరుడు శ్రీ రఘురామయ్యతో తన మంత్రివర్గ శాఖ ఈ సమస్యల పరిష్కారానికి కాయకర్తల కృషి చేయగలమని శ్రీ షిండే హామీ ఇచ్చారు

ప్రత్తి నిల్వల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకే ముప్పు

చీరకలూరిపేట, ఫిబ్రవరి 3— నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోని పొగాకు, ప్రత్తి ఉత్పత్తిదారుల మహాసభ నేడిక్కడ మధ్య కాటన్ మిల్స్ ఆవరణలో ప్రారంభమైంది.

వందలాది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు. ప్రత్తి, పొగాకు రైతుల ఇబ్బందులను వారు వివరించారు. వారి సమస్యలను పరిష్కరించకపోతే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం కాగలప్రమాదం ఉందని ప్రతినిధులు హెచ్చరించారు.

కేంద్ర మంత్రులు శ్రీ కె.రఘురామయ్య, శ్రీ ఎ.పి. షిండే, రాష్ట్ర మంత్రి శ్రీ చొక్కారావు ఈ మహాసభలో పాల్గొన్నారు.

లోక్‌సభ డాక్టర్ కె. సీతారామారావు అధ్యక్షత వహించగా తరపున స్వాగతం చెప్పారు.

అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఉన్నవ చిన్నయ్య ప్రసంగిస్తూ ప్రత్తి, పొగాకు వాణిజ్యఎగుమతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని. ఉత్పత్తి బర్పులు పెరగగా, ధర పడిపోయిందని, ఇది దురదృష్టకరమని అన్నారు.

విషయ నిర్ణయ సభ అధ్యక్షుడు శ్రీ లోట ధరణుడు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ప్రత్తి సాగు పెరుగుదలను వివరించారు. ఈసంవత్సరం ఎకరానికి 3400 రూపాయలవరకు ఖర్చు అయిందని. రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని. ఈ సంక్షోభంనుంచి బయటపడడానికి, రైతును రక్షించడానికి భారత ప్రత్తి కొనుగోలు సంస్థను వెంట మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాలని కోరారు

విదేశాల నుంచి లక్షల కొలది దిగ్బంధనం దిగుమతి చేసుకోవడం అనుచితమని. దేశంలో మార్కెట్ లేక సంక్షోభం ఎదుర్కొంటున్న స్థితిలో ఇది రైతాంగం సంక్షేమానికి విరుద్ధమని ఉపన్యసించారు.

మహారాష్ట్ర ప్రత్తి రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ కోల్హే, ప్రత్తి రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రైతాంగం ముందుకు వచ్చి కృషి చేస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు.

క్వింటాల్ మేలిరకం ప్రత్తి ధర 1350 కి నైనా పుండాలని అయన సూచించారు. ప్రత్తి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మిల్లరకు అనుగుణంగా వున్నదని ఆయన విమర్శించారు.

మహారాష్ట్రలో వలె ప్రభుత్వమే మొత్తం ప్రత్తిని కొనుగోలుచేసే పథకాన్ని, కనీసధర నిర్ణయాన్ని ఇక్కడ కూడా ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

అఖిల భారత ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి డాక్టర్ చౌదరి తమ ప్రసంగంలో, అఖిలభారత స్థాయిలో పటిష్టమైన ప్రత్తి రైతుల సంఘం ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రత్తి రైతుల సమస్యల పరిష్కారానికి శ్రీ రఘురామయ్య చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

కేంద్రానికి చాలా పథకం వున్నదే కాని, ప్రత్తి విధానం లేదని ఇందువల్ల రైతులకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు.

సెర్స్‌టైల్ కమిషనరు ఎవని రైతులకు ప్రయోజనకరంగా లేదని, దానిని రద్దుచేయటంగాని, మార్పుచేయడంగాని జరగాలన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పెరుగుతున్నాయని. వ్యవసాయక ఉత్పత్తుల ధరలు పెరగడం లేదని. కాంగ్రెసు లక్ష్యంకు ఇది విరుద్ధమని. ఉత్పత్తి వ్యయాన్ని అనుసరించి ధర నిర్ణయం కావాలని శ్రీ చౌదరి సూచించారు

తీర్మానాలు

విదేశాలనుంచి ప్రత్తి దిగుమతి రద్దు చేయాలని. ఎగుమతులను అనుమతించాలని కోరారు.

ప్రత్తి హార్కెటింగ్ యార్డులో వేలం పాట ఎత్తివేసి రద్దుచేయాలని కోరారు.

రెండుపందల కొట్లు యిచ్చి, కాటన్ కార్పొరేషన్ చే ప్రత్తి కొనుగోలు చేయించాలని కోరారు.

వాణిజ్యం పందలపై నున్నను రద్దు చేయాలని కోరారు. ఎరువులు, పురుగుమందులు పరీక్ష చేయడానికి ఒక ఎరిరోధక కేంద్రం రైతులకు అందుబాటులో వుండాలని. మేలిరకం విత్తనాలు సరఫరా చేయాలని కోరారు.

ఋణాలను ప్రత్తి అమ్మేవరకు వసూలు చేయకూడదని సమావేశం అభ్యర్థించింది నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఎడి స్పిన్నింగ్ మిల్లులు, జాళి మిల్లులు పెట్టాలని కోరారు.

రైతుకు పున్న భూమి. అప్పుల పాలవారికి కార్డులు ఇవ్వాలని కోరారు.

రైతుల ప్రదర్శన

కేంద్రమంత్రులు శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ ఎ. పి. షిండే, రాష్ట్ర మంత్రి శ్రీ జె. చొక్కారావులు బసచేసిన గెస్ట్ హౌస్‌వద్ద సుమారు రెండు వేల మంది రైతులు ప్రదర్శన జరిపారు.

పదేశాలనుంచి ప్రత్తి కొనుగోలును నిలిపేయాలని. కాటన్ కార్పొరేషన్‌చే ప్రత్తి కొనుగోలు చేయించాలని వారు కోరారు.

ముఖ్యమంత్రిపై సభాహక్కుల తీర్మానం స్పీకర్‌చే త్రోసివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 4— మూసీ లిఫ్ట్ ప్రత్యేక పనులకు సంబంధించి, అదే అంశంపై రెండు బిల్లులు సెలెక్టు కమిటీ పరిశీలనలో ఉండగా రెండు అర్డినెన్సులు జారీచేయడంద్వారా ముఖ్యమంత్రి సభాహక్కులను ఉల్లంఘించలేదని స్పీకర్ శ్రీ రేదాం దశరథరామిరెడ్డి నేడు అసెంబ్లీలో రూలింగ్ ఇచ్చారు

అంధువల్ల శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి మరి తొమ్మిదిమంది కలసి ఇచ్చిన సభాహక్కుల తీర్మానం ప్రతిపాదనకు స్పీకర్ అనుమతి నిరాకరించారు.

అయితే అర్డినెన్సులను తప్పనిసరి అయినప్పుడే జారీచేయాలని, అరుదుగా అర్డినెన్సులు జారీచేయడం, రాజ్యాంగరీత్యాకాని, న్యాయరీత్యాకాని అభ్యంతరం లేకపోయినప్పటికీ, వార్డ్లమెంటరీ సుసంప్రదాయాల అభివృద్ధికి లోబడవని లోకసభ స్పీకర్లు శ్రీ జి. వి. మౌలంకర్, శ్రీ జి. ఎస్. ధిల్లాన్‌లు వ్యక్తంచేసిన అభిప్రాయాలలో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు ఆయన చెప్పారు.

సాల్యూట్-4 అంతరిక్ష యాత్రికుల ఘనత

మాస్కో, ఫిబ్రవరి 4— అంతరిక్షంలో 29 రోజులు గడిపి సోయుజ్-11 వ్యోమగాములు నెలకొల్పిన రికార్డును సాల్యూట్-4 లో వి ఇద్దరు రష్యన్ వ్యోమగాములు నిన్న అధిగమించారు.

ఇద్దరు అంతరిక్ష యాత్రికులు అలెగ్జీ గుబరేవ్, ఫ్లయిట్ ఇంజనీర్ జార్జి గ్రెచ్కో జనవరి 11 వ తేదీన అంతరిక్షంలో ప్రవేశించారు.

వీరు ఎప్పుడు తిరిగి భూమికి వచ్చేదీ ఇంతవరకు ఎటి సూచన అందలేదు.

శ్రీమతి గాంధికి అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్వల్పంగా అస్వస్థులై నారు.

అందువల్ల తమ మంత్రిత్వ శాఖ వార్తల పెంటు సభ్యుల సంప్రతింపుల సంఘ సమావేశానికి శ్రీమతి గాంధి హాజరుకాలేదు.

రాజ్యాంగం 36వ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— కడచిన అక్టోబర్‌లో పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగం 36 వ సవరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ నేడు ఆమోదించింది

ఈ సవరణ బిల్లు సిక్కింకు ఇండియాలో అనుబంధ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించి దానికి ఉద్దేశించి టిది

ఈ మేరకు రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఒక తీర్మానం ప్రతిపాదిస్తూ ఈ సవరణకు కారణాలను, లక్ష్యాలను వివరించారు సిక్కిం పార్లమెంటు, ప్రజల అభ్యర్థనను పురస్కరించుకొని సిక్కింకు ఇండియాలో అనుబంధ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

చర్చ సందర్భంలో ఈ బిల్లుకు సి.పి.ఐ సోషలిస్టు డెమొక్రాట్ సభ్యులు బలపరచగా, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. పి. కె రావు ఆంధ్రప్రదేశ్ (ప్రోగ్రెసివ్ డెమొక్రాట్) వ్యతిరేకించారు.

ఈ తీర్మానంపై చర్చను కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ ప్రారంభిస్తూ సిక్కిం అర్థికాభివృద్ధికి ఇండియా సహాయం చేయాలని కోరారు.

సిక్కింకు అనుబంధ ప్రతిపత్తి కల్పించడం ఆ దేశం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని శ్రీ శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.

శ్రీ సి. పి. కె. రావు మాట్లాడుతూ దేశంలో పెక్కు సమస్యలు కలవని, ఇతరులకు సహాయం చేయడానికి బయలు ముందు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం అవసరమని అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్ సిక్కింకు ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ, అనుబంధ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించడాన్ని వ్యతిరేకించారు

ఉమ్మనాడుకు కూడా అనుబంధ ప్రతిపత్తి నివ్వడంలో తప్పు వుండదని శ్రీ కె. రంగదాస్ అభిప్రాయపడ్డారు.

శ్రీమతి ఈశ్వరీబాయి, శ్రీ జనార్దన రెడ్డిగార్లు కూడా ప్రసంగించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ 36వ సవరణవల్ల రాజ్యాంగం ఫెడరల్ స్వభావం మారబోదని అన్నారు

సిక్కిం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోనడమేనని కొంతమంది చేసిన విమర్శలపట్ల శ్రీ వంకా సత్యనారాయణ విచారం వెలిబుచ్చుతూ, కొంతమంది భారత భూభాగంలోకి చైనా ఆక్రమంగా చొచ్చుకొనిరాలేదని చెప్పేవారు కూడా వున్నారని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి సిక్కింలో సంస్కరణలు జరగాలని ఆయన కోరారు. సిక్కిం ఆర్థికాభివృద్ధికిఇండియా సహాయం చేయాలని కూడా శ్రీ సత్యనారాయణ సూచించారు.

ఆ తర్వాత తీర్మానాన్ని సభ వారు ఆమోదించారు.

శాసనమండలి ఆమోదం

భారతదేశంలో సిక్కింకు అనుబంధ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించడానికి వీలుగా రాజ్యాంగం 36 వ సవరణ బిల్లును శాసనమండలి కూడా ఆమోదించింది.

బిలును సభా నాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రతిపాదించారు. బిల్లుపై జరిగిన చర్చలో శ్రీయుతులు వి.సి. రాఘవాచారి, వై. సి. రంగారెడ్డి, వీరభూపతినేని వెంకటనారాయణ పాల్గొన్నారు.

"ఆరోపణలు రుజువైతే రాజీనామాకు సిద్ధమే"

శాసనమండలిలో విద్యామంత్రి ప్రకటన: లెజిస్లేచర్ కమిటీకై సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఉపాధ్యాయుల బదిలీకై తన పేషీలో (మంత్రి స్వంత నిధ్రుంది కార్యాలయం) ఎవరైనా లంచంతీసుకున్నట్టు రుజువుపడ్తే రాజీనామా చేసేందుకు సిద్ధంగావున్నట్టు విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు శాసనమండలిలో సవాలుచేశారు.

అయితే, దీనిపై ఒక సలాకమిటీ వేస్తే విశదాంశాలు రెలుస్తాయని ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ పి.వి రాఘవాచారి, ఫ్రంట్ విప్ శ్రీ కొండేశ్వరరావు ప్రభృతులు ఎదుట సవాలు చేశారు.

ప్రభుత్వం గుర్తించిన ప్రైవేటు విద్యా సంస్థల (అఐయిషీ) బిలును మంత్రి శ్రీ కృష్ణారావు సభలో ప్రతిపాదిస్తుండగా మంత్రికి. ఇదువరు సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

"ఉపాధ్యాయులను బదిలీలు చేయవలసినదిగా బయటపడు లెజిస్లేటర్లు చీటీలు పంపించారు. వారు కోరిన ప్రకారమే బదిలీలు చేశాసుగాని, స్వయంగా బదిలీలుచేసిన సందర్భాలు లేవు లిపు సిఫారసులుచేస్తూ పంపించిన చీటీలన్నీ వున్నాయి" అని మంత్రి ప్రతిపక్ష సభ్యులపై విసురు పనిరారు.

నిన్న శ్రీ కొల్లూరి కోదేశ్వరరావు చేసిన విమర్శనుప్రస్తావిస్తూ, "నేను విద్యా హీనుడను కావచ్చు కాని. నాకు చెప్పిన పద్ధతులు నిజాయితీగా నిర్వహిస్తున్నాను. ప్రతిరోజు 18 గంటలు పని చేస్తున్నాను. విమర్శలను ఆహ్వానిస్తున్నాను. కాని నిర్మాణాత్మకంగా సూచనలు చేయండి" అని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొల్లూరికి, నాకు మా జిల్లా లగాదాలున్నాయి. అందుకే ఆయన ఆరోపణలు చేస్తున్నారు. ఆయన విద్యావంతుడే కావచ్చు. కాని, ఆయనడుమాత్రం మంత్రి పదవి లభించదు. లభించినా విద్యాశాఖ లభించదు" అని మంత్రి అన్నారు.

విద్యా శాఖ పరిపాలనా వ్యవహారాలను చక్కదిద్దవలసిన అవసరం వుంది. తగు సూచనలు చేయవలసిందిగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిని కోరాము. వారా పనిలో వున్నారని శ్రీ కృష్ణారావు అన్నారు.

జనసంఘం నాయకుడు శ్రీ జాహ్నవి యజ్ఞనారాయణ, పి డి.ఎఫ్ సభ్యుడు శ్రీ ఎం. జె. మాణిక్యరావు బిల్లును సమర్థిస్తూ ప్రసంగించారు.

ప్రైవేటు మేనేజిమెంటు కింద వున్న విద్యా సంస్థలలో ఉపాధ్యాయులకు రక్షణలు కల్పిస్తూ గత అక్టోబర్‌లో జారీ చేసిన అర్డినెన్సు స్థానంలో మంత్రి ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

బిల్లుపై రేపు కూడా చర్చ కొనసాగుతుంది.

మాగాణి భూములపై అదనపు శిస్తుకు బిల్లు ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (మాగాణి భూములపై అదనపు శిస్తు) బిలును రెవిన్యూ మంత్రి శ్రీ పి నరసారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించారు. అంతకుముందు ఇదే అంశంపై జారీచేసిన అర్డినెన్సును విరాకరించాలని కోరుతూ సెషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ ఎ.శ్రీరాములు ఒక తీర్మానం ప్రతిపాదించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి బిల్లును సభలో పెట్టడానికి ముందు, బిల్లు, తీర్మానాలపై ఒకేసారి చర్చ జరగాలా అనే విషయంపై స్వల్ప చర్చ జరిగింది

శ్రీ శ్రీరాములు తీర్మానంపై సభముందు చర్చించాలని, ఆ తర్వాతనే బిల్లును ప్రవేశపెట్టాలని శ్రీ సి.వి.కె. రావు అభిప్రాయం వ్యక్తంచేశారు.

రెండింటిపై ఒకేసారి చర్చించదగునని సవరాతి శ్రీ దశరథరామిరెడ్డి తీర్పుచెప్పారు. కొన్ని చర్చలను సభపతి ఉటంకిస్తూ, తీర్మానాన్ని ముందు ఓటింగ్ పెట్టడం జరుగుతుందని. దీని ఫలితం ఆధారంగా బిల్లును ఓటింగ్‌కు పెట్టడం జరుగుతుందని చెప్పారు. అర్డినెన్సుకు సభ తిరస్కరిస్తే, బిల్లును ఓటింగ్ పెట్టవలసిన అవసరమే వుండదని స్పీకర్ అన్నారు.

మంత్రి ప్రవేశపెట్టిన బిల్లు, సభ్యుడు సభను విరాకరించవలసిందిగా కోరిన అర్డినెన్సు, రెండు కూడా, మాగాణి భూములపై శిస్తు హెచ్చింపునకు ఉద్దేశించబడినట్టివే కనుక చర్చ రేపు ప్రారంభమవుతుంది.

బెల్లం రైతులనుంచి అమ్మకం పన్ను వసూలు

కమిషన్ ఏజెంట్స్‌ద్వారా జరిగేపక్షంలో మినహాయింపుకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 4— బెల్లం ఉత్పత్తిదారులు తమ అమ్మకాలను కమిషన్ ఏజెంట్ల ద్వారా జరిపే పక్షంలో వారి నుంచి అమ్మకం పన్ను వసూలు చేయడో పని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తనను కలుసుకున్న అయిదుగురు బెల్లపుదార్ల ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

శాసనసభ్యులలో కూడిన ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు డి. వి. రత్తయ్య ఎన్. వెంకటరత్నం, వి. సత్యనారాయణ, వి. శ్రీకృష్ణ నిహోద్. హాజరయి వున్నారు.

వారు నేడిక్కడ ముఖ్యమంత్రిని కలుసుకుని. అమ్మకం పన్ను వసూళ్లను బెల్లం ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

తమదగ్గ వున్న నిల్వలను కమిషన్ ఏజంట్ల ద్వారా అమ్మిన ఉత్పత్తిదారులు ప్రత్యేకార్యకరంగా అమ్మకాలను చేయడానికే అమ్మకం పన్ను ఏజంట్లు, వర్తకుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని శ్రీ వెంగళరావు హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

41
హైదరాబాద్ అమర్ టాకీస్‌లో నవారు



అల్లూరి సీతారామరాజు
THARAKARAMA

తప్పక చూడండి!

శకుని పాచికా-
చిత్రగుప్తుని చిట్టా-
గురవయ్య గుట్టా-
పట్టుకోవాలంటే
మాటల్కామరోజన్

1975 ఫిబ్రవరి 5 బుధవారం	1975 ఫిబ్రవరి 6 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య బ॥ దశమి: తె॥ 3-46 అనూరాధ: సా॥ 4-22 వర్జ్యం: రా॥ 10-05 నుంచి 11-43 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య బ॥ ఏకాదశి: తె॥ 3-53 జ్యేష్ఠ: సా॥ 4-2 వర్జ్యం: లేదు.

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

దూరదృష్టి అవసరం

అంతరంగిక భద్రతకేమి, విదేశాల దురాక్రమణనుంచి రక్షణకేమి ఒక దేశానికి ఆయుధ సంపత్తి అవసరమే. అయితే, దురాక్రమణ ప్రమాదంలేని దేశం ఇతర దేశాలనుంచి విపరీతంగా ఆయుధ సహాయానికై ప్రయత్నించడం దాని దురాక్రమణోద్దేశాలకే నిదర్శనం.

కాగా, పాకిస్తాన్‌కు ఏ దేశంనుంచి దురాక్రమణ ప్రమాదం లేదు. పొరుగున వున్న పెద్ద దేశం చైనాతో దానికి మైత్రిపూర్వకమైన సంబంధాలే వున్నాయి. అమెరికా, రష్యాలు తనపై దురాక్రమణ జరుపగలవన్న భయం దానికి లేదు.

పోతే, ఇండియా దానిపై ఎన్నడూ దురాక్రమణ జరపలేదు. పైగా, అదే లోగడ మూడు, నాలుగుసార్లు ఇండియాపై దురాక్రమణ జరిపింది.

అయినప్పుడు, ఇప్పుడు పాకిస్తాన్ తిరిగి అమెరికానుంచి పెద్ద యెత్తున ఆయుధాల సేకరణకు ప్రయత్నిస్తున్నదన్న వార్త ఇండియాలో సంచలనం కలిగించడంలో ఆశ్చర్యం లేదు.

నిన్నటినుంచి ప్రారంభమైన ప్రధాని భుట్టో అమెరికా పర్యటనకు ఆయుధాల సేకరణయే ప్రధాన లక్ష్యమని తెలుస్తున్నది. తమకు అమెరికా భారీయెత్తున ఆయుధాలిస్తే, అందుకు ప్రతిఫలంగా బెలూచిస్తాన్ తీరంలో ఒక సైనిక స్థావరాన్నికూడా ఇవ్వగలమని ప్రధాని భుట్టో లోగడ నిక్సన్‌కు వాగ్దానం చేసినట్టు ఇటీవల పాక్ అధికారులే బయటపెట్టారు. దీన్నిబట్టి అమెరికన్ ఆయుధాల సంపాదనకు భుట్టో ఎంతకైనా తెగించగలరని స్పష్టమౌతున్నది.

అమెరికన్ ఆయుధాలను చూచుకుని గతంలో పాకిస్తాన్ ఏమి చేసింలో లోకవిదితమే. ఆ ఆయుధాల ఆసరాతో అది భారత ఉపఖండంలో ఉద్రిక్తతను సృష్టించి, చీటికీ మాటికీ ఇండియాలో కయ్యానికి కాలుదువ్వుతూ వచ్చింది. ఒక ప్రక్క ఆ ఆయుధాలను ఇండియాపై ప్రయోగించబోమని అమెరికాకు కల్లబొల్లు కబుర్లు చెబుతూనే ఇండియాపై తాను జరిపిన దురాక్రమణ లన్నింటిలోను వాటిని ఉపయోగించింది.

చివరికి ఈ ఉదంతంతో అమెరికా విసిగి, 1965లో పాకిస్తాన్ ఇండియాపై దాడి చేసినప్పుడు ఈ రెండు దేశాలకు ఆయుధాలు సరఫరా చేయరాదని అప్పటిలో నిశ్చయించింది. అయినా, అప్పటినుంచి మూడవ దేశం ద్వారా లక్షలాది డాలర్ల విలువ గల అమెరికన్ ఆయుధాలను పాకిస్తాన్ సంపాదించ గలిగింది. ఇప్పుడు ప్రత్యక్షంగానే అమెరికా నుంచి ఆయుధాలను సంపాదించాలని ప్రయత్నిస్తున్నది.

పాకిస్తాన్ చేస్తున్న ఈ ప్రయత్నానికి కొందరు అమెరికన్ అధికారులు కూడా మద్దతు ఇస్తున్నట్టు కనిపిస్తున్నది.

కాగా, పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాల సరఫరాలోని ప్రమాదకరమైన ఫలితాలను వారు గుర్తించడం అవసరం. గతంలో ఇండియాను ప్రమాదకరమైన రీతిలో పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడంవల్లనే భారత ఉపఖండంలో ఉద్రిక్తత ఏర్పడింది; ఆ సహాయాన్ని చూచుకునే ఇండియాపై పాకిస్తాన్ పదే పదే దురాక్రమణకు యత్నిస్తున్నది; ఆ సహాయంవల్లనే ఇండో – అమెరికన్ సంబంధ బాంధవ్యాలుకూడా బెడిశాయి.

ఇప్పుడిప్పుడే తిరిగి కుదటబడుతున్నట్టు కనిపిస్తున్న ఈ సంబంధాలు తిరిగి పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడంవల్ల మరొకసారి దెబ్బతినగలవు. ఈ ప్రమాదాన్ని అమెరికన్ అధికారులు ఎంత త్వరగా గుర్తిస్తే ఉభయ దేశాల సంబంధాల అభివృద్ధికి అంత మంచిది.

ప్రపంచ జనాభాలో 60 శాతం ఆసియాలో నివాసం

న్యూయార్కు, ఫిబ్రవరి 4— ప్రపంచంలోని జనాభాలో దాదాపు 60 శాతం జనాభా ఆసియా ఖండంలో నివశిస్తున్నారు. షాంఘై, టోక్యోలు ప్రపంచనగరాలలోకెల్లా పెద్దవి. దక్షిణాజ్యసమితి నేడు ప్రపంచ జనాభాపై ప్రచురించిన తాజా సంపుటిలో ఇట్టి తెలుస్తున్నది.

ప్రపంచ జనాభా 386 కోట్లు అని అంచనా వేయగా, 220.4 కోట్లు, అంటే 57.1 శాతం ఆసియావాసులు.

ఐరోపా జనాభా 47.2 కోట్లు. (12.2 శాతం), అమెరికా జనాభా 37.4 కోట్లు (17 శాతం). లాటిన్ అమెరికా జనాభా 30.9 కోట్లు (8 శాతం). సోవియట్ యూనియన్ 25 కోట్లు (6.5 శాతం) ఉత్తర అమెరికా 23.6 కోట్లు (6.1 శాతం) ఆస్ట్రేలియా, న్యూజిలాండు మొదలైన దీవులలో 2.06 కోట్లు (0.5 శాతం).

షాంఘైలో 19.0 లో 1 08 20 000 1975 లో టోక్యో జనాభా 87.96 251 వుందని ఆ సంపుటిలో పేర్కొన్నారు.

"పాకిస్తాన్‌ను ఇండియా ఎన్నడు బెదరించ లేదు"

ప్రధాని శ్రీమతి ఇందిర స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— పాకిస్తాన్‌ను భారతదేశం ఎన్నడూ బెదరించలేదిని. "మన్ని బెదిరించే ఏ ఆలోచనలైనా పాకిస్తాన్ విరమించాలని కోరితామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

సైనిక ప్రయోజనాలకోసం చైనా అణు పరీక్ష జరిపితే హృదయం వెలిబుచ్చిన పాకిస్తాన్, శాంతియుత ప్రయోజనాలకోసం ఇండియా అణు పరీక్ష జరిపితే అనవసరంగా ఎంతో రభస చేస్తున్నదని ప్రధాని అన్నారు.

"అణ్వాయుధాల ఉత్పత్తి చేసే కార్యక్రమం మనకులేదు. అందువల్ల ఈ సన్నివేశంలో ఎటువంటి అణ్వాయుధాల పోటీని మనం ప్రారంభించడం లేదు. మనం జరిపిన అణుపరీక్ష శాంతియుత ప్రయోజనాల కోసమని పాకిస్తాన్‌కు, ఇతరులకు కూడా చెప్పాం. అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించడానికి మాత్రమే తమ కార్యక్రమమని స్పష్టం చేశాం మనల్ని బెదిరించే ఆలోచనలను పాకిస్తాన్ విరమించాలని మళ్లీ మళ్లీ మనం చెప్పాలం, వారిని మనం ఏ విధంగాను బెదిరించం" అని శ్రీమతి గాంధి జపాన్ వార్తాపత్రిక అసాహిషిమ్‌బున్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ ఇంటర్వ్యూ వారం నేడక్కడ విడుదల చేశారు.

ఇతర దేశాలనుంచి పాకిస్తాన్ అణ్వాయుధాలను సంపాయిస్తే, వాకిస్తాన్‌నుంచి అణ్వాయుధ దాడి ప్రమాదం ఉందని భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు శ్రీమతి గాంధి ఈ విషయం చెప్పారు.

వాకిస్తాన్, చైనావంటి పొరుగు దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకోడానికి ఇండియా భవిష్యత్ వైఖరులను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, పాకిస్తాన్‌తో మంచిసంబంధాల కోసం ఇండియా ప్రయత్నం కొనసాగిస్తుందని ప్రధాని చెప్పారు.

ఉభయ దేశాల సమస్యలు ఒకే రకమైనవని, వ మిత పరుదలను, దేశాభివృద్ధికి ఎంతో అవసరం వుండగా, రక్షణ సమస్యలకు వ్యయ చేయడం విచారకరమని శ్రీమతి గాంధి చెప్పారు.

సిక్కిం భారతదేశంలో చేరిందన్న అభిప్రాయంతో తాను ఏకీభవించటం లేదని, సిక్కిం భారతదేశంలో, బ్రిటిష్‌వారి కాలం నుంచి కూడా, భాగమని శ్రీమతి గాంధి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందువల్ల ఈ విషయంలో పొరుగుదేశాలు ఆందోళన చెందనవసరం లేదన్నారు.

కలకత్తాలో జరుగనున్న

ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు

1952లో భారత దేశంలో ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగాయి. బొంబాయిలో జరిగిన ఆ పోటీలో టేబుల్ టెన్నిస్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైనది ఆసియాలో ఆ పోటీలు జరగడం ఒక విశేషమైతే, ఆసియా ఆ పోటీలలో ముందడుగు వేయడం మరొక విశేషం. అది 49వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు. ఇప్పుడు కలకత్తాలో ఫిబ్రవరి 6న 33వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభమౌతున్నాయి. ఈ 23 సంవత్సరాలలో జపాన్ లేక చైనా తమ ఆధిపత్యాన్ని నిలుపుకుంటూ వచ్చాయి. స్వీడన్ గత ప్రపంచ పోటీలలో పురుషుల టీమ్ పోటీ (స్వేథ్లింగ్ కప్) నెగ్గింది. అయితే, చైనా పురుషుల సింగిల్స్, స్త్రీల సింగిల్స్ నెగ్గడం విశేషం.

రాజకీయ ప్రపంచంలో ఏ క్రీడకు లభించని గౌరవం టేబుల్ టెన్నిస్‌కే దక్కింది చైనా, అమెరికాల మధ్య సంబంధాలు మెరుగవడానికి మొదటిమెట్టుగా టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ళ రాక పోకలు జరిగాయి అలాగే ఇండియా, చైనాల మధ్య సంబంధాలు భయంకర రూపం దాల్చాక మొదటిసారిగా చైనా టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ళు ప్రపంచ పోటీలను కలకత్తాలో కాలుపెట్టారు. టేబుల్ టెన్నిస్ భారం, చైనా దేశాలను పంచశీల రోజులకు లీడుపడేటుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

1926లో లండన్‌లో మొదటి సారిగా జరిగిన ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో భారత దేశంతోసహా రొమ్మిది దేశాలు పాల్గొన్నాయి ఈరోజున అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్యకు అనుబంధింపబడి వున్న 115 దేశాలలో 64 దేశాలు కలకత్తా పోటీలలో పాల్గొంటున్నాయి.

హంగరీ తిరుగులేని శక్తిగా ప్రపంచ టేబుల్ టెన్నిస్ రంగంలో అనేక సంవత్సరాలు నిలబడింది మహాకాయుడు సీడో భారతీయులకు పరిచయం వున్న హంగరీ ఆటగాడు. ఐరోపా దేశాలు టేబుల్ టెన్నిస్‌లో ఒకే విధమైన పద్ధతిని పాటిస్తూ వచ్చాయి. రబ్బరు బాట్, షేక్‌హాండ్‌గ్రిప్ ఆటగాళ్ళు అటాక్స్ లేక డిఫెన్స్‌లలో ప్రావీణ్యం సాధించడం ఐరోపా దేశాల ఆటలో కనిపించింది. ఆటగాళ్ళలో చెరువు కదలిక, అదలో విపరీతమైన స్పిన్, గంటల కొద్దీ ఆడగల శక్తి జపాన్ ఆటగాళ్ళు ముందడుగు వేయడానికి సహకరించాయి. 1962లో జపాన్ ఆటగాడు హెచ్. సాటో ప్రపంచ ఛాంపియన్ అయ్యాడు.

1929 మొదలు 35 వరకు విక్టర్ బార్నా టేబుల్ టెన్నిస్ ప్రపంచాన్ని దాకీ హోండీ అలరించారు. ఫ్రెంచ్‌లో సాటిలెని బెర్గ్‌మెన్ మరొక అధ్యాయం వ్రాశాడు. వాన్ వారికి వారనుదినిపించుకున్నాడు. జూనీ లీచ్ తదనంతరం రంగం మీదకు వచ్చాడు. ఫ్రెడ్ పెర్రీ టేబుల్ టెన్నిస్‌లో అగ్రస్థానానికి చేరుకుని టెన్నిస్‌లో కూడా మేటి అనిపించుకున్నాడు. 1952లో జపాన్ ఆటగాళ్ళు స్పాంజిబాట్‌లను, పెన్ హోల్డర్ గ్రిప్‌లను అజేయులని విరూపించుకున్న దార్నా, బెర్గ్‌మెన్, వాన్, లీచ్‌లు పేర్లు ఎప్పటికి చెరగవు. స్పాంజినుంచి కాండ్‌విచ్‌బాట్‌కు కథ మారిన జపాన్ పురోగమనాన్ని ఎవరు అనలేకపోయారు. ఓగిమ్మురా, అనారాలు జపాన్‌కు అంతులేని కీర్తి తెచ్చారు.

1956 టోక్యో ప్రపంచ పోటీలలో భారత ప్రతినిధి కృష్ణనాగరాజు బెర్గ్‌మెన్‌ను మరిపించే ఫ్రెంచ్‌తో క్వార్టర్ ఫైనల్ ఘట్టానికి చేరుకున్నాడు. శాంతిదేశానికిలభించిన ఘనకీర్తి ఇది. 1957 నుంచి ప్రపంచ పోటీలు ఒండు సంవత్సరాలకొకసారి జరగడం ప్రారంభమైనది. ఛాకర్సే, దివాన్‌లు నాగరాజు తర్వాత భారతదేశంలో చెప్పుకోదగ్గ ఆటగాళ్ళుగా రాణించినా, ప్రపంచ పోటీలలో నాగరాజు సాధించిన విజయం సాధించలేకపోయారు. భారత్‌కు ప్రపంచ స్థాయిలో గణ్యస్థానం లభించింది 1965 ప్రపంచ పోటీలలో భారత దేశానికి ఆంధ్రబోదిదలు రంగనాయకులు, జగన్నాథ్ ప్రాతినిధ్యం వహించడం విశేషం.

గత సంవత్సరం స్వేత్లింగ్ కప్-నెగ్గిన స్వీడన్‌లో 61 000మంది టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ళు వున్నారని తెలుస్తున్నది. ముగ్గురు స్వీడన్ ఆటగాళ్ళకు ప్రపంచ స్థాయిలో గణ్యస్థానంవుంది చైనాలో 95 లక్షలమంది రష్యాలో 23 లక్షలమంది టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారు. చైనాకు చెందిన ఎనమండుగురు, రష్యాకు చెందిన ముగ్గురు ప్రపంచ స్థాయిలో వున్నారు. భారతదేశంలో కేవలం 50 వేలమంది టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారు. ఒక్కరికి గణ్యస్థానం లేదు భారతదేశానికి ప్రపంచ దేశాలలో 14వ స్థానం మాత్రమే దక్కింది.

1961లో మొదటిసారిగా ప్రపంచ పోటీలలో వాల్గొన్న సోవియట్ రష్యా ఈ రోజున నాల్గవ స్థానం ఆక్రమిస్తుంది. 1961లో సోవియట్ రష్యాలో మొదటి జాతీయ పోటీలు జరిగాయి. 1967 లో సోవియట్ టేబుల్ టెన్నిస్ జట్టు భారతదేశం పర్యటించింది. 1967లో స్టాక్‌హోమ్, 1969లో మ్యూనిక్, 1973లో సారాజెవో ప్రపంచపోటీలలో సోవియట్ రష్యా ఆటగాళ్ళు ప్రశంసనీయంగా ఆడి, ఎతకాలు సాధించారు. అతి శీఘ్రకాలంలో టేబుల్ టెన్నిస్ ప్రపంచంలో పుంజుకుని ఎదిగిన ఇండో – సోవియట్ మిత్రత్వ విప్లవానికి కారణభూతుడై, ప్రధాని ప్రశంసకు పాత్రుడై, తత్ఫలితంగా ఇండియా పిలాంగి విధాన నిర్ణయ విభాగం అధినేత అనే కొత్తపదవిని సంపాదించి, ఆ తదనంతరం కేంద్రంలో మంత్రి పదవిని పొందాడు.

అయితే, ప్లానింగ్ శాఖ, ఆర్థిక, ఆహార శాఖల వలెనే క్రీడల కంటె అభివృద్ధనలనే హెచ్చుగా ఆహ్వానిస్తుంది. అందువల్ల ప్లానింగ్ మంత్రిగా శ్రీ ధార్ పెచ్చుపుంది అనిపిస్తున్నప్పటికీ ప్రధాని ఆసక్తుడైన కూడా కొనితెచ్చుకున్నారు.

అందువల, గాయడుడు ఏ రాగం బాగా పాడుతాడో ఆ రాగంలోనే పాడించడం మంచిదని ప్రధాని ఆయనను తిరిగి మాస్కోలో ఇండియా రాయబారిగా నియమించి పంపుతున్నారు.

శ్రీ దుర్గాప్రసాద్ ధార్ తన పంబొమ్మిదవ ఏటనే కాశ్మీర్ జాతీయమహాసభలో చేరారు. 1947 లో కాశ్మీరుపై పాకిస్తాన్ దాడిచేసినప్పుడు కాశ్మీర్ ఎమర్జెన్సీ ఆఫీసుకు కార్యదర్శిగా నియమించబడిన శ్రీ ధార్ 1948 లో హోం శాఖ కార్యదర్శి, 1950 లో ప్లానింగ్ శాఖ ఉపమంత్రి, 1952లో హోంమంత్రి పదవులను నిర్వహించారు.

కాశ్మీర్ జాతీయ మహాసభ వర్కింగ్ కమిటీ, రాష్ట్ర మంత్రివర్గాల సభ్యుడుగా అయిన షేక్ అబ్దుల్లా ఎత్తుగడలను అనాడు కేంద్ర నాయకులకు తెలియజేస్తూ వచ్చాడు.

1957 లో కాశ్మీర్ జాతీయ మహాసభ నుంచి శ్రీ జి. ఎమ్. సాదిక్‌తోపాటు బయటికి వెళ్ళి, డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్‌ను స్థాపించి. తిరిగి 1960 లో మాతృసంస్థకువచ్చి, సాదిక్ ముఖ్యమంత్రికాగానే అయన మంత్రివర్గంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారం, హోమ్, పబ్లిక్ వర్క్స్, విద్య, ఆరోగ్యం, ఆర్థిక ప్లానింగ్ శాఖల మంత్రిత్వాలు నిర్వహించి, అపారమైన పరిపాలనానుభవం సంపాదించాడు.

కాని, కలిసి పనిచేసేటప్పటికి ఏ ఇద్దరికైనా ఎక్కువ కాలం సుదిరడం కష్టమే. 1967లో సాదిక్‌తో అయనకు విభేదాలు రాగా, మరుసటి సంవత్సరం అయన మాస్కోకు ఇండియా రాయబారిగా వెళ్ళారు. ఆ తదనాడ కథ అందరికి తెలిసింది.

శ్రీ ధార్ క్రెమ్లిన్ నాయకులకు ఇష్టుడే. అందువల్ల, అయన హయాంలో ఇండో – సోవియట్ సంబంధాలు ఏ రూపం ధరించనున్నవో చూడాలి.

—టి.

పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయంవల్ల శాంతికి హాని

అమెరికాకు శ్రీ టి.ఎన్. కౌల్ హెచ్చరిక

న్యూయార్క్, ఫిబ్రవరి 4— ఆయుధాల విక్రయంపై ప్రస్తుతం వున్న నిషేధం, ఉపఖండంలో ఆయుధ సేకరణ పోటీని నివారించాలన్న అమెరికా విధానంలో ఏటి మార్పు జరిగిన, సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా జరుగుతున్న శాంతి సాధన కృషికి విఘాతం కలుగుతుందని భారత రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ నేడు హెచ్చరించారు.

భారత రిపబ్లిక్ దినమహోత్సవాల సందర్భంగా దాదాపు వెయ్యిమంది భారతీయులు అమెరికన్‌లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ విధానాలలో మార్పువల్ల ఇటీవల విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ ఇండియా పర్యటన పర్యవసానంగా ఇండో – అమెరికన్ సంబంధాలలో కనిపించిన పురోగతి కూడా దెబ్బతినగలదని శ్రీ కౌల్ అన్నారు.

ఈ పరిణామాలు సంభవించవనే తాము ఆశిస్తున్నట్టు అయన చెప్పారు. ఇండియాకు యిచ్చిన వాగ్దానాలను ఆచరణలోకి తెవలసి వున్నదని అయన అన్నారు.

సిమ్లా ఒప్పందం అమలులో ఉపఖండం దేశాలు గణనీయమైన పురోగతిని సాధించాయని, శాంతియుతం, ద్వైపాక్షికంగా విభేదాలను పరిష్కరించుకునే అవకాశాలను ఆ దేశాలకే వదలివేసినట్లయితే, ఉపఖండంలోని మూడు దేశాలలో సుఖశాంతులతో కూడిన కొత్త అధ్యాయం ప్రారంభం కాగలదని అయన చెప్పారు.

ఇప్పుడు కావలసింది ఆయుధాల అధునికీకరణకాక, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సాంఘిక పరిజ్ఞానంవంటి మానవ జీవితాన్ని సుఖతరంచేసే అంశాల ఆధునికీకరణ జరగవలసి వున్నదని శ్రీ కౌల్ ఉద్ఘాటించారు.

కిసింజర్ ధ్రువీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 4—ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని ఎత్తివేయాలన్న శ్రీ భుట్టో కోర్కె గురించి, అయనతో అమెరికన్ ప్రభుత్వం చర్చింపగలదని విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ ధ్రువీకరించారు. అయితే, శ్రీ భుట్టో పర్యటన ముగిసేలోగానే ఈ విషయమై తుది నిర్ణయం సాధ్యంకాకపోవచ్చునని అయన అనుమానం వ్యక్తంచేశారు.

నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో విలేకరులు ప్రశ్నించినప్పుడు శ్రీ కిసింజర్ ఈ విషయం చెప్పారు.

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 4— అంగోలా రాజధాని లాండాలో నిన్న భారీ ఎత్తున రక్తపాతం జరిగినట్టు, ఎన్నో శవాలు వీధులలో పడివున్నట్టు రేడియో వార్తలను పేర్కొంటూ డి పిపి. వార్తాసంస్థ తెలియచేసింది.

ప్రతి నూలు ధరలపై సబ్సిడీ ఇవ్వాలి

శ్రీ ప్రగడ కొటయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—సహకార, నూలు మిల్లులకు ఆర్థిక సహాయం చేయడానికి దేశంలో ఉత్పత్తిఅయ్యే ప్రతి పైన్సు పీడించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన అమలుజరిపితే ప్రతి నూలు ధర మరింత పెరుగుతుందని శాసనసభ్యులు సభ్యుడు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కొటయ్య నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

దేశంలో ఉత్పత్తిఅయ్యే పీడించదగిన పెట్టిన పెన్సులో కొంత భాగాన్ని, దిగుమతి ప్రతి పై విధించే సుంకంలో కొంత భాగాన్ని చేనేత పరిశ్రమ ఉపయోగించే ప్రతి నూలు ధరలపై సబ్సిడీకి ఉపయోగించాలని అయన సూచించారు. అప్పుడే ఆ పరిశ్రమ నూలిమిల్లుల పోటీని తట్టుకోగలదని శ్రీ కొటయ్య తెలియజేశారు.

సంగ్రహ వార్తలు

ఢాకాలో పట్టపగలు దోపిడీ! ఇద్దరి హత్య

ఢాకా, ఫిబ్రవరి 4— సాయుధులైన వ్యక్తులు ఢాకాలోని వాణిజ్య కూడలి అయిన హెమ్‌టీర్ ప్రాంతంలో కాల్పులు జరిపి, 139 005 రూపాయలతో పారిపోయారు. ఈ కాల్పులలో ఇద్దరు మరణించారు. ఇద్దరికి గాయాలు తగిలాయి.

డాక్టర్ బెర్నాల్డ్ ప్రకటన

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 4— ప్రజాభిప్రాయం విరుద్ధంగా వున్న ద్విష్ట్యా తన ఆధ్యక్షపదవికి ఇక ఎన్నడూ నల్లజాతి మనుషుల అవయవాలను ఉపయోగించడానికి గుండె మార్పిడిచేసే శస్త్రచికిత్సలలో మూలపురుషుడైన డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ ప్రకటించారు.

డాక్టర్ వాల్టిమ్ హెచ్చరిక

లెపెసి, బెల్జియం, ఫిబ్రవరి 4— పారిశ్రామిక దేశాలమధ్య, వర్ధమాన దేశాల మధ్య సంఘర్షణ చెలరేగే అవకాశం వున్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డ్‌హీమ్ నిన్న ఇక్కడ కాథలిక్ యూనివర్శిటీలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

భూమిపై ఉష్ణోగ్రత

30 సంవత్సరాలలో అరడిగ్రీ తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— భూమిపై ఉష్ణోగ్రత గత ముప్పయి సంవత్సరాలలో అరడిగ్రీ తగ్గిపోయింది. దీని ప్రభావం భారతదేశంలో వర్షఋతువుపై ఉండవచ్చు.

వాతావరణ పరిశోధనశాలల డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పై. పి. రావు, వాతావరణంలో వెడి తగ్గడంవల్ల వర్షఋతువులో వర్షం ఎక్కువ అవుతుందో, తగ్గుతుందో కనుగొనడానికి వాతావరణ పరిశోధక శాఖ అధ్యయనం చేస్తున్నదని చెప్పారు.

కాశ్మీరు పైగాబోయే 40 డిగ్రీల అక్షాంశ రేఖకు ఉత్తరంగా పైగాభాగంలోని వాతావరణం చల్లబడినట్టు కనుగొనడం జరిగిందని, ఆ రేఖ దక్షిణభాగంలోని వాతావరణంపై దాని ప్రభావం వుండవచ్చునని శ్రీ రావు నేడు చెప్పారు.

1860 నుంచి 1940 వరకు భూమి వేడి ఎక్కువౌతున్నదని, అప్పటినుంచి వేడి తగ్గుతున్నదని డాక్టర్ తెలియజేశారు.

వాతావరణం ఎందుకు చల్లబడుతున్నదో సరియైన కారణం తెలియదని అయన అన్నారు.

వాతావరణం చల్లబడడం 1940లో ప్రారంభమై ఇంకా కొనసాగుతున్నదని, ఈ దోరణ 10 సంవత్సరాలుగాని, 100 సంవత్సరాలుగాని కొనసాగుతుందేమో తనకు తెలియదని డాక్టర్ చెప్పారు.

వాతావరణ అనిశ్చిత స్థితిని తట్టుకోవడానికి పథకాలు

—రాష్ట్రపతి సూచన

జోర్హాట్, ఫిబ్రవరి 4— ప్రకృతి కలిగించిన, ఋతుపరిస్థితులు సక్రమంగా లేవని ఫిర్యాదుచేసే వరదలు, వరదలు, దుర్భిక్షంవంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడానికి అనువుగా పథకాలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు సూచించారు.

అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం బోరదా భవనాల సముదాయాన్ని అయన ప్రారంభిస్తూ, ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి ఉత్పాదక శక్తిని, వ్యవసాయోత్పత్తిని పెంచవలసిన అవశ్యకతను ఉద్ఘాటించారు. "బృహత్తరమైన కృషికి ఇదే సమయం" అని అయన అన్నారు

ఆహారం, వస్త్రాలు, గృహవసతివంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకృషిలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడంకాని, ఇతర దేశాలపై ఆధారపడడం కాని ఉచితం కాదని అయన అన్నారు

"మన బొగ్గులు సారవంతమైనవి. సక్రమంగా వినియోగిస్తే ఎటికీ కొదవ లేదు ఇందుకు కావలసినదల్లా, మానవ ప్రయత్నం, దిగుబడిని పెంచడానికి కొత్త పద్ధతులు, ఆధునిక పరికరాలను వినియోగించడం" అని అయన ప్రకటించారు

బంగారం, వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 4—	
వెండి కిలో	1040.00
,, పదిగ్రాములు	10.50
బొంబాయి, ఫిబ్రవరి 4—	
బంగారం స్టాండర్డ్	625.00
వెండి (.999)	1010.00
,, (.916)	1007.00

పశ్చిమాసియాలో కొత్తగా యుద్ధం చెలరేగే ప్రమాదం

—ఈజిప్టు విదేశాంగమంత్రి హెచ్చరిక

కైరో, ఫిబ్రవరి 4— ప్రమాదభరితంగా వున్న ప్రస్తుత పశ్చిమాసియా పరిస్థితి కొత్త యుద్ధానికి దారితీయవచ్చునని ఈజిప్టు విదేశాంగమంత్రి ఇస్మాయిల్ ఫామి నిన్న రాత్రి హెచ్చరించారు

సిరియా నుంచి ఇక్కడకు వచ్చిన సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో గౌరవార్థం జరిగిన సమావేశంలో అయన ప్రసంగించారు.

ఈజిప్టు అయుధాలు సరఫరా చేయడంలో సోవియట్ యూనియన్ ప్రదర్శిస్తున్న నిర్లిప్తతను ఆయన దృష్టిలో పుంచుకొని, శాంతికృషికి దోహదం చేస్తూనే దురాక్రమణను ప్రతిఘటించేందుకు అరబ్ దేశాలు తమ సైన్యాలను పటిష్టం చేసుకుని రక్షణ వాటవాన్ని రెట్టింపు చేసుకోవలసి వున్నదని ఈజిప్టు విదేశాంగ మంత్రి అన్నారు.

శాంతి సాధనకు జరుగుతున్న ప్రయత్నాలలో రెండు దేశాలమధ్య విభేదాలను సూచనప్రాయంగా ఫామి ప్రస్తావించి, అర్థవంతమైన సహకారానికి, రెండు దేశాల మధ్య ఎటిష్టమైన, సత్సంబంధాలు ఉన్నతస్థాయిలో నిర్మాణమాటంగా జరిగే తప్పలే అత్యుత్తమ మార్గమని చెప్పారు

శ్రీ ఫామితో మూడు గంటల పాటు జరిపిన సోవియట్ విదేశాంగ మంత్రి, రెండు దేశాల మధ్య కొన్ని విభేదాలు వున్నాయని, ఒక్క సమావేశంలోనే వాటిని పరిష్కరించుకోవడం సాధ్యంకాదని అన్నారు. పశ్చిమాసియా సమస్యల పరిధిలో రెండు దేశాల సత్సంబంధాలను ఆటంకంగా వున్న అంశాలను చర్చించినట్టు అయన తెలియజేశారు.

పశ్చిమాసియాలో పరిస్థితిపై పెక్కు అంశాలలో రెండు దేశాల అభిప్రాయాలు ఒకే విధంగా వున్నాయని, అయితే అరడజనులో తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయ భేదాలు వున్నాయని. వీటిని ఒక్క సమావేశంలో పరిష్కరించడం సాధ్యంకాదని అయన అన్నారు. విభేదాలేమిటో అయన వివరించలేదు

జనీవా శాంతి సమావేశం వెంటనేజరగాలని క్రెమ్లిన్ కోరుతున్నది. కాగా దశల వారీగా ఒప్పందం కుదుర్చుకోవాలని వాషింగ్టన్ ప్రతిపాదిస్తున్నది.

రష్యాచే ఈజిప్టుకు సైనిక సామగ్రి సరఫరా

వాషింగ్టన్, ఫిబ్రవరి 4— కదచిన వేసవి అనంతరం తొలివారిగా ఇటీవలి వారాలలో సోవియట్ యూనియన్ ఈజిప్టుకు సైనిక సామగ్రి సరఫరా చేసినట్లు అమెరికన్ గూఢచారి వర్గాలవారు తెలియజేశారు.

రెండు సోవియట్ నౌకలు, ఎడు వేల టన్నులకుపైగా మందుగుండు, ఇతర పిడిదాగాలు ఈజిప్టు రేవులలో దించినట్టు ఆ వార్తలు తెలుపుతున్నాయి.

రిపోర్టర్ సత్యం

లేదుసార్ మి మ్మల్ని క్యాబినెట్‌లోనుంచి తీసెయ్యలేదు. మరి మి కారును ప్రదర్శకులెవ్వరూ ఎందుకు లాప్‌లేటో తెలియడంలేదు.

వార్తలలోని వ్యక్తి

మాస్కోలో ఇండియా కొత్త రాయబారి

శ

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 45-D1/74-75 తేదీ 19-1-75

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్పసమ్ కంట్రాక్టు పద్ధతిపై, సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. భవన-రహదార్లశాఖ, కాకినాడ వారిచే, సీలువేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి.లో నమోదు చేయబడి, పనికెదురుగా సమర్పించబడిన, తరగతికి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 5-3-75 తేదీ సాయంత్రము 3-00 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

పనిపేరు	ప్రథమ ధరావత్తుసొమ్ము	సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ	సెక్షన్ ఆఫీసర్ పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ	మున్సిపల్ ఇంజనీరు	మున్సిపల్ ఇంజనీరు	మున్సిపల్ ఇంజనీరు
పిఠాపుర్లకోట-గోకవరం రోడ్డులో 0.00 కి. మీ. నుండి 11.00 కి. మీ. వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	రు. 2800/- (రు. 1700-00 చలానా లేక డిమాండ్డ్రాఫ్ట్ మిగతా మొత్తం బ్యాంకు గ్యారంటీగా కూడా ఈయవచ్చును)	రాజమండ్రి అర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	రు. పై. 52-13			

2. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది. 20-2-75 తేదీ వరకు తీసుకొనబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో "882 పి.డబ్ల్యు.డి-రెమిటెన్సెస్-III అదర్ రెమిటెన్సెస్" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమ చేసి చలాను, రిజిస్ట్రేషన్ తాలూకు దృవపత్రములు దఖలుతో కూడా పంపవలయును, క్రానుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పై సదుపరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి పేర జమకట్టి జతపరచినవా అమోదింపబడును.

4. టెండరు పత్రములకొరకు దరఖాస్తు ది. 20-2-75 తేదీలోగా పంపిన వారికి 25-2-75 నుండి 1-3-75 వరకు ఆఫీసు పనిచేయు దినములలో గం॥ 10-30 ని॥ నుండి సాయంత్రము గం॥ 5.00 ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి. భవన-రహదార్ల శాఖ, కాకినాడ వారి ఆఫీసులో టెండరు పత్రములు లభ్యమగును. టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరు వారు, అప్లికేషన్ లోదాటు 25 సెం.మీ. X 40 సెం. మీ. సైజు ఖాళీకవరుపై సరియగు స్టాంపులు, అంటించి, చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు, ఏ కారణమునైనను చేరకపోయిననూ, ఆలస్యమైనా సూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యత లేదు.

5. సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ కారణమునైనను తెలుపనవసరము లేకయే ఏ టెండరునైననూ తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు.

6. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జరుపబడిన సొమ్ము వాపసు చేయబడదు.

టి. కృష్ణమూర్తి.
సూపరింటెండింగు ఇంజనీరు. P. W. D.
భవన-రహదార్ల శాఖ. కాకినాడ.

137/Advt/75/31-1-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 44- D 4/-74-75 తేదీ 17-1-75

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్పసమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. భవన-రహదార్లశాఖ, కాకినాడ వారిచే సీలు వేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి.లో నమోదుచేయబడి, పనికెదురుగా సమర్పించబడిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లు, మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది 5-3-75 తేదీ సాయంత్రము 3.00 గంటలవరకు తీసుకొనబడును. అదే రోజున 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

పనిపేరు	ప్రథమ ధరావత్తుసొమ్ము	సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ	సెక్షన్ ఆఫీసర్ పి. డబ్ల్యు. డి. భవన-రహదార్ల శాఖ	మున్సిపల్ ఇంజనీరు	మున్సిపల్ ఇంజనీరు	మున్సిపల్ ఇంజనీరు
దమ్మెను లంకల కోదేరు రోడ్డులో తణుకు-ఉండ్రాజవరముల మధ్య కి. మీ. 6.42 నుంచి 11.278 (మైలు 4/0 నుండి 7/0) వరకు సిమెంటు కాంక్రీటు చేయుట.	రు. 6500/- (రు. 3900/- చలాను లేక డిమాండు డ్రాఫ్టు చలానా మిగతా మొత్తము రు. 2600/- బ్యాంకు గ్యారంటీగా ఈయవచ్చును)	స్పెషల్ డివిజన్ ఫీపురం	రు. పై. 52-13			

ఉన పని : దమ్మెను లంకల కోదేరు రోడ్డులో 8.మీ. 7-9 మైలు రాళ్ళలో కలసి బలపరచి తారు రోడ్డు వేయుటకు.

2) టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది. 20-2-75 తేదీ వరకు తీసుకొనబడును.

3) టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్సెస్-III అదర్ రెమిటెన్సెస్" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జమచేసి చలాను, రిజిస్ట్రేషన్ తాలూకు దృవపత్రముల నకలుతో కూడా పంపవలెను (కాసుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పై సదుపరించిన ఎగిక్యూటివ్ ఇంజనీరు వారిపేర జమకట్టి జతపరచినవా అమోదింపబడును.

4) టెండరు పత్రముల కొరకు దరఖాస్తు ది. 20-2-75న పంపిన వారికి ది. 25-2-75 నుండి 1-3-75 వరకు ఆఫీసు పనిచేయు దినములలో 10-30 ని॥ నుండి సాయంత్రము 5 -00 గంటలవరకు సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు డి. భవన-రహదార్లశాఖ, కాకినాడ వారి ఆఫీసులో టెండరు పత్రములు లభ్యమగును టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషన్ రోపాటు 25సెం.మీ. X 40సెం.మీ. సైజు ఖాళీ కవరుపై, సరియగు స్టాంపులు అంటించి, చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు, ఏ కారణము చేతనైనను, చేరకపోయిననూ లేక ఆలస్యమైనా సూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యత లేదు.

5) సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమునైనను తెలుపనవసరము లేకయే ఏ టెండరునైననూ తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు.

6) ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జరుపబడిన సొమ్ము వాపసు చేయబడదు.

టి. కృష్ణమూర్తి.
సూపరింటెండింగు ఇంజనీరు. P W D.
భవన-రహదార్ల శాఖ కాకినాడ

139/Advt/75/31-1-75

గూడూరు మునిసిపాలిటీ

ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81, 83 మరియు 85 సెక్షనుల మేరకు నోటిఫికేషను :—

ఇందుమూలముగా తెలియజేయుచేమనగా ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81, 83 మరియు 85 సెక్షనుల ననుసరించి, గూడూరు మునిసిపల్ ఏరియాలో ఇండ్లు, భవనములు, మరియు ఖాళీస్థలములపై ఈ క్రింద షెడ్యూలులో సదుపరించిన రేట్ల ప్రకారము తే 1-4-1975 ది నుండి సాంవత్సరిక అద్దె విలువ (Annual rental Value) పై అర్ధ సంవత్సరపు ఆస్తి పన్నులు హెచ్చువేయబడుగానున్నవి. గూడూరు మునిసిపల్ కౌన్సిలు వారు తే 31-8-1974 ది నెం. 1'9 గల తీర్మానములో వుద్దేశించిన్నారు. సదరు హెచ్చు పన్ను విధింపు గురించి తే 14-10-74 ది. గల ఆంధ్రజ్యోతి దినపత్రికలను మునిసిపల్ నోటీసు బోర్డునందును, మరియు ప్రభుత్వ కార్యాలయములోను ప్రకటించుచూ అంచ విషయమై ఎవ్వరికైనను, ఎలాంటి అభ్యంతరములు గాని, సలహాలుగాని వున్న యెడల సదరు ప్రకటన తేది లగాయతు మువ్వురి దినములలోగా మునిసిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారికి వ్రాతమూలకముగా తెలియపరచుకొనవచ్చునని ప్రకటించిన అనంతరము సదరు ప్రకటన తేది లగాయతు ఎవరివద్దనుండి ఎలాంటి అభ్యంతరములు గాని, సలహాలుగాని వ్రాతమూలకముగా వచ్చి వుండలేదు. కావున మునిసిపల్ కౌన్సిలు వారు తే 31-1-74వ తేది గల తమ తీర్మానము నెం. 256 లో సదరు ప్రకటించిన నోటిఫికేషనులోని రెట్లను ఖాయముచేసి తేది 1-4-75 నుండి విధించి వసూలు చేయవలసినట్లు తీర్మానించివున్నారు. కావున దిగువ షెడ్యూలులో కనపరచిన రేట్ల ప్రకారము తేది 1-4-75 నుండి మరల ప్రకటించునంతవరకు ఆస్తి పన్ను విధించి వసూలు చేయుదునని ఇందుమూలముగా తెలియజేయుచైనది.

పన్ను వివరములు	సాంవత్సరిక అద్దె విలువపై తేది 1-4-1975 నుండి ప్రారంభమగు అర్ధ సంవత్సరము నుండి పన్ను విధించి వసూలు చేయు రేట్లు
1. సాధారణ పనులకు Tax for general Purpose	5% (అయిదు శాతము)
2. నుంచినీరు మరియు డ్రెయినేజి పనులకు Tax for water and Drainage	4% (నాలుగు శాతము)
3. పాయిఖానా పనులకు Tax for Scavenging	1% (ఒక శాతము)
4 (లైటింగ్) విద్యుద్దీపములకు Tax for Lighting	3% (మూడు శాతము)
మొత్తము	13% (పదమూడు శాతము)

(ఎ) నుంచినీటి సరఫరా మరియు డ్రైనేజి పనులకు 2:1 నిష్పత్తిలో ఉండును.

(బి) ఎలిమెంటరీ ఎడ్యుకేషను చట్టములో నిబంధన ప్రకారము ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము విద్యా పన్ను విధించబడును.

(సి) ప్రభుత్వమువారు నిర్ణయించిన రేట్ల ప్రకారము ఆస్తిపన్నుపై 4% అర్ధ సంవత్సరము గ్రంథాలయపన్ను విధించబడును. సదరు విధింపు ప్రభుత్వమువారి ఉత్తర్వుల ప్రకారము అనుసరించబడును.

(డి) 1958 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా (ఆస్తి పన్నుపై సర్ చార్జీ) చట్టములోని నిబంధన ప్రకారము సర్ చార్జీ విధించబడును.

మునిసిపల్ ఆఫీసు, గూడూరు తేది 25-1-75 } కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

నెల్లూరు పురపాలక సంఘము

నోటిఫికేషను

Rc. No A1/16555/74 తే 29-1-75 ది

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము 81(1) (2) సెక్షన్లక్రింద నోటిఫికేషన్.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయదచేమనగా 1920 సం॥పు ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టం 78 మరియు 81 సెక్షనులను, మరియు 1965 సం॥పు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘములచట్టం సెక్షను 81 మరియు సదరు చట్టములోని షెడ్యూలు IX రూలు 12 ను పురస్కరించుకొని నెల్లూరు పురపాలక సంఘము తమ 640 నెంబరు 28-1-75 తేదీగల తీర్మానములో నెల్లూరు మునిసిపల్ ప్రాంతములో ప్రస్తుతము అమలులోయున్న అస్తి పన్నులలో, ఇండ్లు వానిని అనుకొని లేదా అనుసరించియుండు స్థలములపై విధింపబడుచున్న పన్ను రేట్లు 1-4-75 నుండి ఈ క్రింది విధముగా సవరించుటకు ఉద్దేశించియున్నారు. సదరు పన్ను విధింపుపై ఎవరైననూ ఎట్టి ఆక్షేపణలు ఉన్నచెడల వారివి లిఖిత పూర్వకముగా మున్సిపల్ కమిషనరు గారికి ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీ నుండి ఒక మాసములోపల తెలియ జేసుకొనవచ్చును. సకాలములో దాఖలు కాని ఆక్షేపణలు పరిశీలింపబడవు.

1920 సం॥పు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) జిల్లా మునిసిపాలిటీల చట్టం 78 మరియు 81 సెక్షన్ల ననుసరించి నెల్లూరు మున్సిపల్ ఏరియాలోని, ఇండ్లువాని అనుకొని లేదా అనుసరించి యున్న ఖాళీస్థలములపై 1-4-75 నుండి విధింప నుద్దేశించిన పన్ను.

పన్ను వివరము	ప్రస్తుతము అమలులో యున్న అర్ధ సంవత్సరపు పన్ను శాతం (సంవత్సరిక అద్దె విలువపై)	1-4-75 నుండి అర్ధ సం॥నకు విధింపబడు పన్ను శాతం (సంవత్సరిక అద్దె విలువపై)
1. సాధారణ పనులకై విధింపబడు పన్ను (General Purpose Tax)	3½%	4%
2. పారిశుధ్యపు పన్ను (Scavenging Tax)	1¾%	2%
3. విద్యుద్దీపముల పన్ను (Lighting Tax)	3%	3% (హెచ్చు లేదు)
4 మంచినీటి సరఫరా మురుగు నీటి పారుదల పన్ను (Water Supply & Drainage Tax)	4%	4½ (ఇందులో 2½% మంచి నీటిసరఫరాకు మరియు 2% మురుగు నీటిపారుదలకు కేటాయింపబడును)
మొత్తం	12¼%	13½%

నోటు:-(1) 1960 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయముల చట్టము ననుసరించి ఆస్తిపన్నుపై పూర్తి రూపాయి ఒకటి రు. 0-04 (నాలుగు పైసలు) లైబ్రరీ సెస్సు కొనసాగింపబడును.

(2) ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా చట్టము ననుసరించి పై అర్థంలపై అర్ధ సంవత్సరమునకు సంవత్సరపు అద్దె విలువపై 2% విధింపబడును. విద్యా పన్ను కొనసాగింపబడును.

(3) 1958 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అస్తిపన్ను (అర్బన్ ఏరియాస్) సర్ చార్జి చట్టము ననుసరించి. సదరు చట్టములో నిర్దేశించిన రేట్ల మేరకు సర్ చార్జి విధింపు కొనసాగింపబడును.

(సం) పి. నాగేశ్వరరావు,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్,
నెల్లూరు పురపాలక సంఘం.

నెల్లూరు.
29-1-75.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్

విశాఖపట్నం-3 ఆంధ్రప్రదేశ్

వేలం నోటీసు

దిగువ సుదహరించిన ప్రదేశములలో గల అటవీ ఫలసాయములు (సుమారు క్వింటాలులో) దిని 10-2-1975 తేదీ ఉదయం 11-00 గంటలకు శ్రీ మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్, విశాఖపట్నం-3 వారి కార్యాలయమునందు బహిరంగముగా వేలము చేయబడును.

పరుకుదొడుకు సొసైటీ	పరుకు వివరము	పరుకు (క్వింటాలులో సుమారుగా)
	I. అడ్డాసులు (పాతవి)	
శృంగవరపుకోట	అడ్డాసులు	3012
గజపతినగరము	అడ్డాసులు	500
	II. షీకాయి (పాతవి)	
నర్సీపట్నం	షీకాయి	1200
ఏలేశ్వరం	షీకాయి	300
రంపచోడవరం	షీకాయి	300
	III. కరక్కాయలు (పాతవి)	
శృంగవరపుకోట	కరక్కాయలు	2300
గజపతినగరం	కరక్కాయలు	490
	IV. కరక్కాయలు (కొత్తవి)	
గుమ్మలక్ష్మీపురం	కరక్కాయలు	1000
శృంగవరపుకోట	కరక్కాయలు	1500
	V. నేంచిస్ట్లు (ఫ్రెంచిబీన్సుకొత్తవి)	
సాలూరు	నేంచిక్కుట్లు	150
మాడుగుల	నేంచిక్కుట్లు	150
శృంగవరపుకోట	నేంచిక్కుట్లు	250
నర్సీపట్నం	నేంచిక్కుట్లు	600
	VI. కొత్త చింతపండు పిక్కలో	
గుమ్మలక్ష్మీపురం	కొత్త చింతపండు	2000
సాలూరు	కొత్త చింతపండు	300
పీతంపేట	కొత్త చింతపండు	300
శృంగవరపుకోట	కొత్త చింతపండు	800

మా:-(1) షరతులు, నిబంధనలు ఈ కార్యాలయమునందు, మరియు ప్రధాన కేంద్రంలోను లభించును.

(2) గోదాములో గల అడ్డాకులు మాత్రము మొత్తం సరకు గోదాము వారిగా ఒకే దఫాగా వేలం చేయబడును. గాన కొనుగోలు దారులు వేలములో పాల్గొనేముందు సదరుసరకులు పరిశీలించ కొనవచ్చును. మేనేజింగ్ డైరెక్టర్

ఒంగోలు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

Estimate S. No. 64/73-74 DM Dt 29-1-75

ఈ దిగువ సుదహరించబడిన పనిని చేయుటకు సీలువేసిన టెండర్లు నమోదు కాబడిన కంట్రాక్టర్లనుండి ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని లేక వారివలన అధికారము పొందిన వారిచే గాని తే 26-2-75 ది సాయంత్రము 4-00 గంటల వరకు స్వీకరింపబడి సదరు టెండర్లు హాజరుగానున్న టెండరుదార్లయొక్క సమక్షమున అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు తెరవబడును.

టెండరు ఫారములు 1కి రు. 40/-ల చొప్పున మునిసిపల్ ఖజానాలో 24-2-75 తేదీన గాని చెల్లించి టెండరు ఫారముల నిమిత్తం దరఖాస్తులు పెట్టుకొని మునిసిపల్ ఇంజనీరు వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ధరావత్తు సొమ్ము 25-2-75 తేదీన గాని లేక అంతకు ముందుగాని మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు రశీదును టెండరు ఫారముతో జతపరచవలయును. అట్లు జతపరచని మరియు సకాలములో రాని టెండర్లు నిరాకరింపబడును. బ్యాంకు డ్రాఫ్టులు, చెక్కులు చెల్లనేరవు.

ఒకటిగాని లేక మొత్తం టెండర్లను అమోదించుటకు లేక నిరాకరించుటకు పురపాలక సంఘము వారికి అధికారము గలదు. ఇతర వివరములు ఆఫీసు పని చేయు అన్నివేళలయందు తెలిసికొనవచ్చును.

క్ర. నెం.	పని వివరము	ఎస్టిమేటు విలువ	ధరావత్తు	కంట్రాక్టు పద్ధతి	పని పూర్తి చేయవలసిన కాలము
1.	ఒంగోలు పురపాలక సంఘమునకు తక్కువ ఆదాయపు స్థితిలో వసతిగాను అరు (6) గృహములు నిర్మించుట.	రు. 1 20 790/-	రు. 1040/-	L. S.	ఒక సంవత్సరము

(సం) ఇ. రామచంద్రన్,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
ఒంగోలు మునిసిపాలిటీ.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల (రోడ్లు-భవనములు) శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 22/HD/74 తేదీ 22-1-75

ఈ క్రింద తెలియపర్చిన పనికినాను సబ్ మెర్సిబుల్ పంపు సెట్టును సరఫరా చేసి ఎరక్షన్ చేయు పనికి ప్రసిద్ధ సంస్థలనుండి సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. అండ్ బి.), రాజమండ్రి వారిచే వారి ఆఫీసులో 10-2-1975 నా॥ 3.00 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా॥ 3-30 గంటలకు తెరువబడును.

ప నెం.	పనిపేరు	ధరావత్తు	టెండరు పత్రాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరు	సేల్సుబాక్స్ రోడ్డు షెడ్డులో ఉంచు	కాంట్రాక్టు కాలపరిమితి
1.	రాజమండ్రి సెంట్రల్ జైలు నందు బోర్ వెల్ నం 1 కి సబ్ మెర్సిబుల్ పంపు నెట్టును బిగించుట.	రు. 450	(అర్ & బి) డివిజన్, రాజమండ్రి	రూ-పై 5-45	15 రోజులు

2. టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేది 7-2-1975 నా॥ 5.00 గంటలు.

3 టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ట్రెజరీలో "882 P W III other remittances" ఖాతాలో పై తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి పేర చెల్లించి చలానాను టెండరు షెడ్యూళ్ళు కొనుటకు దాఖలుచేసే దరఖాస్తుకు జతపర్చవలెను. క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టులు లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (అర్ అండ్ బి), రాజమండ్రి డివిజన్ వారి పేర డ్రా చేసిన పోస్టల్ ఆర్డర్లు కూడా టెండరు షెడ్యూలు ఖరీదును అంగీకరించబడును.

4 తేది 7-2-75 తేదీలోగా అందిన సక్రమంగా వున్నటువంటి దరఖాస్తులను టెండరు షెడ్యూలు 8-2-75 నుండి 9-2-75 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి), రాజమండ్రి వారి ఆఫీసులో అనీసు పనివేళలలో జారీ చేయబడును

5 సబ్ మెర్సిబుల్ పంపు సెట్టును గురించిన వివరములు టెండరు షెడ్యూలులో తెలియపర్చబడినది. పోస్టు ద్వారా టెండరు షెడ్యూళ్ళు పంపబడవు

6. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండరును నిరాకరించు హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే రిజర్వు చేసుకొనబడినది

7. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఎట్టి పరిస్థితిలోను తిరిగి ఇవ్వబడదు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (అర్ & బి),
రాజమండ్రి.

DIPR&P-137/Advt/75

రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీ దుర్గా కళామందిరం	—	విజయవాడ
లిబర్టీ థియేటర్	—	గుంటూరు
హరిహర మహల్	—	గుంటూరు
నవరంగ్ థియేటర్	—	విశాఖపట్నం
సంగీత్ ఎ/సి థియేటర్	—	విశాఖపట్నం
శ్యామలా టాకీస్	—	రాజమండ్రి
ఉర్వశి ఎ/సి థియేటర్	—	రాజమండ్రి
మినర్వా టాకీస్	—	కాకినాడ
ప్యాలెస్ టాకీస్	—	కాకినాడ
న్యూ టాకీ పిక్చర్ ప్యాలెస్	—	నెల్లూరు
శ్రీ సత్యనారాయణ టాకీస్	—	తెనాలి
శ్రీ గోపాల కృష్ణా టాకీస్	—	ఏలూరు
యస్. వి. యస్. థియేటర్	—	విజయనగరం
కృష్ణ కిశోర్ టాకీస్	—	పుచిలీపట్టణం
శ్రీ వెంకట్రామా టాకీస్	—	భీమవరం
శ్రీ గంగాపుహల్	—	గుడివాడ
సురభి టాకీస్	—	శ్రీకాకుళం
గజలక్ష్మీ ప్యాలెస్	—	పాలకొల్లు
రమేష్ థియేటర్	—	కడప
విక్టరీ టాకీస్	—	కర్నూలు
శ్రీ రఘువీర టాకీస్	—	అనంతపురం
ప్రతాప్ టాకీస్	—	తిరుపతి
రాయల్ పిక్చర్ ప్యాలెస్	—	బళ్ళారి
దీపక్ మహల్	—	హైదరాబాద్
అలంకార్	—	సికిందరాబాద్
సరోజ్ టాకీస్	—	వరంగల్
వెంకట లక్ష్మి టాకీస్	—	భద్రాచలం
నటరాజ్ థియేటర్	—	కరీంనగర్
శ్రీ లక్ష్మి టాకీస్	—	పర్లాకిమిడి

★ త్వరలో ★

శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్	—	అమలాపురం
శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్	—	అనకాపల్లి
శ్రీదాలక్ష్మి సూపర్ డీలక్స్ థియేటర్	—	ఒంగోలు
రామ్ టులసి	—	రాజేపల్లిగూడెం

త్వరలో ప్రారంభ చిత్రం

యం.యస్.ఆర్. మూవీలాండ్	—	చిత్తూరు

వీనస్ మహిజా పిక్చర్స్

యశోద కృష్ణ

నిర్మాత: సి.హెచ్.ప్రకాశరావు దర్శకత్వం: సి.యస్.రావు B.A.(Hons)
సంగీతం: యస్.రాజేశ్వరరావు కెమెరా: జి.కె.రాము

VEEKAY

నవయుగ

ఒరిస్సా, నార్త్ ఇండియా: సత్యాఫిలింస్.

"నన్ను అరెస్టుచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు"

ప్రధాన మంత్రికి శ్రీ జయప్రకాశ్ హెచ్చరిక

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 3 — పాట్నా చేరగానే తనను అరెస్టు చేసినట్లయితే తీవ్రమైన పరిణామాలు సంభవించగలవని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రధాని ఇందిరకు నేడు హెచ్చరిక చేశారు.

అయన నేడిక్కడ నుంచి పాట్నా వెళ్ళబోయేముందు అలా అన్నారు.

అయన ఇక్కడ ఒక పెద్ద సభలో ప్రసంగిస్తూ, 1942 లో మహాత్మాగాంధి అరెస్టు అయినపుడు మొత్తం దేశంలో ఎలాంటి హింసాకాండ జరిగినదో శ్రీమతి ఇందిరకు ఆయన గుర్తుచేశారు.

తనను అరెస్టుచేసే ఆందోళన అణగిపోవడం కంటె మరింత వ్యాపిస్తుందని కూడా సర్వోదయ నాయకుడు హెచ్చరించారు.

తనను ఇంతవరకు అరెస్టు చేయకుండా వుండడం ద్వారా ప్రభుత్వం తనపట్ల జాలి చూపలేదని ఆయనవ్యాఖ్యానించారు.

పాట్నా చేరగానే తనను అరెస్టుచేస్తే ఆందోళనను ప్రశాంతంగా కొనసాగింపవలసిందని, హింసాకాండకు దిగవలదని మాత్రమే సందేశం ఇవ్వగలనని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ఢిల్లీలో గవర్నర్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, బీహార్‌లో ఆందోళన ప్రారంభమైనప్పటినుంచి ఇంతవరకు మహాత్మా గాంధి ఉద్యమం కూడా ఇంత ప్రశాంతంగా జరగలేదని స్పష్టంచేశారు.

హింసాకాండ ఏమైనా జరిగితే దానికి తన అనుయాయుల బాధ్యత ఏమీలేదని, కమ్యూనిస్టుపార్టీ, అధికారంలోవున్న కాంగ్రెసు పార్టీకి సన్నిహితులే బాధ్యులని ఆయన ఆరోపించారు.

తాను ఢిల్లీలో వుండగా ఇండియాతో సంప్రదించిన అంతరమే బంగ్లాదేశ్‌లో జియాంబృత్యత్వం ఏర్పడిందని తనకు తెలిసినట్టుకూడా శ్రీ జయప్రకాశ్ వెల్లడించారు.

శ్రీ కాసు హెచ్చరిక

రాంచి, ఫిబ్రవరి 3 — పొరుగు రాష్ట్రాలకు ఆందోళన వ్యాపింపజేయడానికి బీహార్ ఆందోళనకారులు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తూర్పు రాష్ట్రాలను హెచ్చరించారు.

కమ్యూనిస్టు పార్టీ సంఘాల ఎన్నికలు

విజయవాడ, ఫిబ్రవరి 3—

కొత్తగా ఎన్నికయిన సి.పి.ఐ. జాతీయ మండలి నేడిక్కడ సమావేశమయి, పార్టీ కార్యవర్గ సభ్యులను, కేంద్ర సెక్రటేరియట్ సభ్యులను, అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

కేంద్ర కార్యవర్గంలో కొత్తగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మరికొన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం స్థానం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్‌లు కూడా ఎన్నికయ్యారు.

అదే విధంగా శ్రీ గోవిందన్ నాయర్, శ్రీ హమీదాజి, బిఖాలాల్, శ్రీమతి పార్వతీ కృష్ణన్ కొత్తగా కేంద్ర కార్యవర్గం సభ్యులుగా ఎన్నికయ్యారు.

కమ్యూనిస్టు పార్టీ విధానాలను నిర్ణయించే ఉన్నత స్థాయి సంఘాలలో శ్రీ డాంగే, అయన కుమార్తె శ్రీమతి రోజా దేశపాండే, శ్రీ ఎస్. కె. కృష్ణన్, డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్, శ్రీ విశ్వనాథ ముఖర్జీ, శ్రీ రమేష్‌చంద్ర, శ్రీ ఫరూకి దంపతులు వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ ఎన్. గిరిప్రసాద్, శ్రీ రాజ్‌బహదూర్‌గౌడ్, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ జి. యల్లమందారెడ్డి, శ్రీ ఎం. వి. ఎస్. కవర్ధి, శ్రీ దాసరి నాగభూషణరావు, శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి, శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ ఎస్. సుధాకర్‌రెడ్డి పార్టీ జాతీయసమితి సభ్యులుగా ఎన్నికయారు.

కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ జి. అధికారి ఎన్నికయారు. లోగడ శ్రీ సోహన్‌సింగ్‌జోష్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా వుండేవారు.

పదవ మహాసభకు వచ్చిన విదేశ ప్రతినిధులు అందరు నేడు తమతమ దేశాలకు తిరిగి వెళ్ళారు. శ్రీ డాంగే నేటి మధ్యాహ్నం వెళ్ళారు.

పార్టీ మహాసభ ఆమోదించిన సవరణలను ముసాయిదా తీర్మానాలలోను, నివేదికలలో చేర్చడానికి డ్రాఫ్టింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు.

సి.పి.ఐ. పదవ మహాసభ సందర్భంలో స్వాతంత్ర్యసమరయోధుల సమావేశం జరిగింది.

దేశంలో పేదరికానికి, నిరుద్యోగానికి, దుర్భర జీవిత పరిస్థితులకు ప్రధానకారణం అధికార పార్టీ అనుసరిస్తున్న పెట్టుబడిదారి పద్ధతిలో అభివృద్ధి పరచాలనే విధానమేనని ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో వచ్చిన సంక్షోభంతో దేశంలో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరమైనదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

మనీలా విమాన ప్రమాదంలో 31 మంది దుర్మరణం

మనీలా, ఫిబ్రవరి 3— ఫిలిప్పయిన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన అవ్రో విమానం నేడు మనీలా విమానాశ్రయ నుంచి తిరిగి వస్తూ దారిలో కూలిపోవడంతో అందులో ప్రయాణం చేస్తున్న 32 మందిలో ఒకరు మినహా మిగిలినవారందరు మరణించారు.

విమానంలో ఒక ఇంజన్ మండిపోవడంతో ప్రేలిపోయింది.

భారత, ఆస్ట్రేలియాల మధ్య జూన్‌లో వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— వచ్చే జూన్‌లోగా వాణిజ్య ఒప్పందానికి రావడానికి ఇండియా, ఆస్ట్రేలియాలు అంగీకరించాయి.

ఆస్ట్రేలియా విదేశీ వాణిజ్య మంత్రి ఫ్రాంక్ క్రిస్ ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా అయన, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి పి చట్టోపాధ్యాయ ఈ అంగీకారానికి వచ్చారు.

శ్రీ చట్టోపాధ్యాయ ఆహ్వానంపై గత నెల 21న ఇక్కడకు వచ్చిన క్రిస్ ప్రభుత్వంతో చర్చల అనంతరం గత శనివారం ఆస్ట్రేలియా తిరిగి వెళ్ళారు.

ఆస్ట్రేలియా, ఇండియాలకు పరస్పర ప్రయోజనకరంగా వాణిజ్య ఒప్పందం వుండగలదని నేడు ఢిల్లీలో సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆస్ట్రేలియా, ఇండియాల మధ్య వాణిజ్యాభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ చట్టోపాధ్యాయ కోరారు.

ఇండియా ఎగుమతిదారులకు మార్కెట్ సహాయం కల్పించడానికి ఆస్ట్రేలియా రూపొందించిన పథకం ప్రయోజనాన్ని వారు వినియోగించుకోనగలరన్న అభిప్రాయాన్ని ఆస్ట్రేలియా మంత్రి వ్యక్తం చేశారు.

జనపనార ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు, ప్రెడా పరికరాలు, ప్రాసెస్ చేసిన ఆహారం ఎగుమతి ప్రాధాన్యం గలవిగా ప్రభుత్వం గుర్తించినవి శ్రీ చటోపాధ్యాయ చెప్పారు.

పోలీసులతో ఘర్షణలో ఉగ్రవాది మృతి

ఖమ్మంజిల్లా అడవులలో

హైదరాబాద్, ఫిబ్రవరి 3— ఖమ్మం జిల్లా అడవులలో గత శుక్రవారం పోలీసులకు, ఉగ్రవాదులకు జరిగిన ఘర్షణలో ఒక ఉగ్రవాది మరణించినట్టు నేడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తను బట్టి తెలుస్తున్నది.

పోలీసుల బృందం రాజబాయ్, దురదపాడు, మద్దులమాడ కొండలలో గాలింపు చర్యలు జరుపుతుండగా కొందరు ఉగ్రవాదులు పోలీసులపై కాల్పులు జరిపారని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

స్వీయరక్షణకై పోలీసులు ఎదురు కాల్పులు జరుపగా ఒక ఉగ్రవాది చనిపోయాడు. మిగిలినవారు దీకటిలో అడవులలోనికి పారిపోయారు.

ఒక తుపాకి, ట్రాన్సిస్టర్, ఆహార పదార్థాలు, బట్టలు, మందులు ఉగ్రవాద సాహిత్యం స్వాధీనం జరిగిన చోటు తనిఖీ గావడం జరిగింది.



హిమాచల్‌ప్రదేశ్‌లోని భూకంప బాధితులకు హెలికాప్టర్లలో దుప్పట్లను సప్లయి చేస్తున్నప్పటి దృశ్యం

వచ్చే మార్చిలో టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం

—అసెంబ్లీలో మంత్రి శ్రీ బసిరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— గుంటూరు జిల్లా మంగళగిరివద్ద పెద్దు, ట్యూబుల ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం వచ్చే మార్చిలో ప్రారంభంకాగలదని, 1977 అక్టోబరులో ఉత్పత్తి ప్రారంభంకాగలదని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ సంస్థ ఏర్పాటును రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థతో పాటు ప్రొమోటర్‌గా వుండడానికి వజీర్-సులాన్ కంపెనీ అంగీకరించిందని, దీన్ని డన్‌లప్ కంపెనీ సాంకేతిక సహాయంతో నెలకొల్పుతున్నామని వివరించారు.

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పన్నులు

1973-74 లో రాష్ట్రంలో కేంద్రం పన్నుల నుంచి కేంద్ర ప్రభుత్వానికి మొత్తం 193 కోట్ల రూపాయల మేరకు ఆదాయం వచ్చినట్టు శ్రీ డి. వెంకటేశం ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి బదులు చెప్పారు అని సంవత్సరం రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 88.18 కోట్ల రూపాయలు కేటాయించినట్టు ఆయన తెలియజేశారు.

పాఠ్య పుస్తకాల ముద్రణలో లోపాలు

(1 వ పేజీ తరువాయి)

అప్పుడు అతి తక్కువ చెండరును ఆమోదించాలని నిర్ణయించడం జరిగిందని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి జోక్యం ఏ విధంగాను లేదని మంత్రి త్రోసిపుచ్చారు.

గుత్తేదారులమంచి, కాపీరైటు హక్కు కలిగినవారినుంచి అనుమతి సంపాదించడంలో జరిగిన ఆలస్యమే ముద్రణలో ఆలస్యం జరగడానికి ప్రధానకారణం అని మంత్రి చెప్పారు. వారినుంచి అనుమతి లభించే సమయానికి చాలా ఆలస్యం జరిగిపోయింది. అందువల్ల పాఠ్యపుస్తకం నుంచి కొన్ని పాఠాలు తొలగించడం జరిగిందని అయన పేర్కొన్నారు

ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను కొనసాగించివుండవలసిందని శ్రీ ఆర్. నరసింహారెడ్డి వ్యాఖ్యానించగా, ప్రభుత్వం ఒక సంవత్సరం ముందుగానే పాఠ్య పుస్తకాలను ముద్రించాలని శ్రీ వంకా సత్యనారాయణ సూచించారు.

నిపుణుల సంఘంనుంచి రిపోర్టు రావడంలో ఆలస్యం జరిగిందని మంత్రి చెబుతూ, భవిష్యత్తులో జాగ్రత్తగా కొనడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

మంత్రి సమాధానాలతో సంతృప్తి చెందని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్, ఈ విషయంలో ఏదో కుంభకోణం వున్నదని ఆరోపించగా, శ్రీ ఏ. శ్రీరాములు దానిని సమర్థించారు. మంత్రి ఈ ఆరోపణను గట్టిగా తిరస్కరిస్తూ, ఫైలును స్పీకర్‌కు చూపడానికి తాను సిద్ధమేనని అన్నారు. అప్పుడు శ్రీ శ్రీరాములు జూనియర్ ఇంటర్ మీడియెట్ ఇంగ్లీషు పాఠ్యపుస్తకం ప్రచురించడం జరిగిందా? అని అడుగగా, 'ప్రచురించి వుండవచ్చు. నాకు తెలియదు, అని మంత్రి జవాబు చెప్పారు.

ఒక ప్రయివేటు పబ్లిషర్ ప్రచురించినట్టుగా చెప్పబడుతున్న ఒక పుస్తకాన్ని శ్రీ శ్రీరాములు చూపుతూ, ఈ విషయంలో కూడా కుంభకోణం వున్నదని ఆరోపించారు.

ఈ విషయాన్ని దర్యాప్తుజరపడానికి మంత్రి వాగ్దానం చేశారు.

ఈ దశలో శ్రీ శ్రీరాములు పాఠ్యపుస్తకాల ముద్రణలో జరుగుతున్న ఆలస్యాలను దర్యాప్తుచేయడానికి అసెంబ్లీ సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పరచాలని సూచించారు. కొన్నిపాఠాలు తగ్గిస్తే విద్యార్థులపై ఎమయిపోతాయని అయన ప్రశ్నించారు.

నేడు అంతకుముందు మరొక సందర్భంలోకూడా ప్రతిపక్ష సభ్యులు విద్యామంత్రిని ప్రశ్నలతో వేధించారు. విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం తయారుచేసిన టెండర్ల సీనియారిటీ జాబితా ప్రతిని సభకు సమర్పించాలని వారు విద్యా మంత్రిని కోరారు.

చాల సేపు వాగ్యుద్ధం జరిగిన మీదట సభ్యుల పరిశీలన కోసం ఒక జాబితాను అసెంబ్లీ లైబ్రరీకి అందచేయడానికి మంత్రి అంగీకరించారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి తదితరులు అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి, తెలంగాణాలో 556 సెలెక్షన్ గ్రేడు పోస్టులను సృష్టించడం జరిగిందని, 316 పోస్టులను పూరించడం జరిగిందని చెప్పారు. మిగిలిన సెలక్షన్ గ్రేడు హెడ్మాస్టర్ల పోస్టులను తెలంగాణా ప్రాంతంలో కొందరు టీచర్లు పెట్టుకున్న రిట్ దరఖాస్తులపై హైకోర్టు ఇచ్చిన 'స్టే' ఉత్తర్వు దృష్ట్యా పూరించడం జరిగిలేనని మంత్రి చెప్పారు.

బీహార్‌లో రాష్ట్రపతిపాలన సమస్య: కేంద్రం ఇంకా పరిశీలించలేదని శ్రీ కాసు ప్రకటన

రాంచీ, ఫిబ్రవరి 3—బీహార్‌లో రాష్ట్రపతిపాలన విధించే విషయం కేంద్రం ఇంకా పరిశీలించలేదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలిపారు.

గవర్నరుగా శ్రీ భండారి సానే మరొకరిని బదిలీచేశారా అని ఒక విలేకరి ప్రశ్నించగా అది అంత ప్రాధాన్యతగల విషయం కాదని శ్రీ రెడ్డి సమాధాన మిచ్చారు.

నాలుగు రోజులుగా ఇక్కడ జరిగిన తూర్పుమండలం సమావేశాలు పూర్తయిన సందర్భంగా అయన పత్రికల వారితో మాట్లాడుతూ, సమస్తిపూర్ బాంబు పేలుడు ఘటన దర్యాప్తు చేస్తున్న సి.బి.ఐ. కేంద్ర హోంశాఖకు తాత్కాలిక నివేదికను పంపిందన్న వార్తను ఖండించారు.

తూర్పు ప్రాంతంలోను, ఇతర రాష్ట్రాలలోను బిహార్ ఉద్యమం అధిక ప్రభావాన్ని కల్గించలేకపోయిందని శ్రీ రెడ్డి అన్నారు.

కొన్ని పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— పెట్రోల్ ధరల కమిటీ తాత్కాలిక నివేదికను ప్రభుత్వం ఆమోదిస్తే, కనీసం కొన్ని పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశాలున్నాయి.

దేశంలో ఉత్పత్తి అయ్యే ముడి పెట్రోల్ ధరలను సంబంధించి దిగుమతి ఎన్నో సూత్రాన్ని ఎత్తివేయాలని కమిటీ సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

చౌకడిపోల ద్వారా అదనపు బియ్యం కోటా

విశాఖ వినియోగదారుల మండలి విజ్ఞప్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 4— చౌకడిపోలద్వారా అదనపు బియ్యం కోటాను సప్లయి చేయాలని విశాఖ వినియోగదారుల మండలి సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ధరల పెరుగుదల అరికట్టడానికి అదొక్కటే మార్గమని తెలియజేసింది.

మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో న్యాయవాది శ్రీ సోమయాజులు ప్రసంగిస్తూ ఇక్కడకు సుమారు 60 కిలోమీటర్లదూరంలో వున్న విజయనగరంలో కొన్ని వస్తువులు 331 రూపాయలకు కొంటే అవే వస్తువులు విశాఖపట్నం మార్కెట్టులో 1330 రూపాయలు అమ్ముతున్నారని. అదేవిధంగా కిలో నువ్వులనూనె విజయనగరంలో పది రూపాయలకు అమ్ముతుంటే, విశాఖపట్నంలో పన్నెండు రూపాయలకు అమ్ముతున్నారని వివరించినట్టు మండలి కార్యదర్శి శ్రీ పి. వసంతకుమార్ తెలియజేశారు.

అహారపదార్థాల సమానాలను పరీక్ష చేయడానికి ప్రతిజిల్లాలోను లేబొరేటరీలను సత్వరం ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు. సూపర్‌బజార్ యాజమాన్యం బోర్డులో మండలికి ప్రాతినిధ్యం ఇవ్వాలని, తూకాలు, కొలతలశాఖ మార్కెట్టులో ప్రత్యేక తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు.

"అధికాహారోత్పత్తికి స్వయంకృషి అవసరం"

అంతర్జాతీయ గోష్ఠిలో వర్ధమాన దేశాలకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

ఖర్టూమ్, ఫిబ్రవరి 3 — ఆహారోత్పత్తిని అధికం చేయడానికి ఏదో సహాయం లభించగలదని చేతులు ముడుచుకొని మిన్నకుండడం ఆత్మహత్యా సదృశ్యమని వర్ధమాన దేశాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు హెచ్చరించారు.

సహాయం చేస్తే సంతోషమేనని, అలా సహాయం పొందడం కూడా అవసరమేనని, కాని ఆహారోత్పత్తిని పెంచే ప్రధానమైన బాధ్యత వర్ధమాన దేశాలదేనని స్పష్టం చేశారు.

"ప్రపంచంలో ఆహార పరిస్థితిలో సంక్షోభం" అన్న సమస్యపై నిన్న ఇక్కడ జరిగిన అంతర్జాతీయ గోష్ఠిలో మాట్లాడుతూ అలా అన్నారు.

సూడాన్ ప్రభుత్వం ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

అదృష్టవశాన వర్ధమాన దేశాలకు ఈ సమాలను ఎదుర్కొనడానికి అంగబలం, సహజవనరులు కలవని అన్నారు.

షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్‌బేగ్‌ల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— కాశ్మీర్ భవిష్యత్తు గురించి కాశ్మీర్ నాయకుడు షేక్ అబ్దుల్లా, ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు మీర్జా అఫ్జల్ బేగ్ నేడు రోజంతా చర్చలు జరిపారు.

కేంద్ర నాయకులతో ఇంకా నిర్ణయానికి రావలసిన సమస్యల గురించి వారు చర్చించారు.

చర్చల వివరాలను ఇద్దరూ వెల్లడించలేదు.

భాగ్యలక్ష్మి మొదటి డ్రాలో లాభం

హైదరాబాద్ ఫిబ్రవరి 3— రాష్ట్రంలోని వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభించిన "భాగ్యలక్ష్మి" లాటరీ మొదటి డ్రాలో అన్ని ఖర్చులు పోను లక్ష రూపాయల లాభం వచ్చినట్టు ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు శాసనమండలిలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. రాజగోపాల నాయుడు వేసిన ప్రశ్నకు వల్ల ఉత్పన్నమైన అనుబంధ ప్రశ్నలకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ మొదటి డ్రాలో 40 లక్షల టిక్కెట్లు అమ్మాలని ఉద్దేశించగా 20 లక్షల 92 వేలు మాత్రమే అమ్మకం కల్గినట్టు, దానివల్ల లాటరీ జనాభా తులు కలుపుకొని 18 లక్షల 42 వేలు ఖర్చు అయిందని తెలియజేశారు

రెండవ డ్రాలో మొత్తం టిక్కెట్లలో 75 శాతం అమ్మకల్గినట్టు శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు

విశాఖ పోర్టర్ హార్బర్‌లో 'ఆయిల్ బెర్త్': 50 లక్షలు కేటాయింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4— విశాఖపట్నం పోర్టర్ హార్బర్‌లో 'ఆయిల్ బెర్త్' నిర్మాణానికి 50 లక్షల రూపాయలను విశాఖ పోర్టుట్రస్టు ఆమోదించిన బడ్జెట్ అంచనాలలో కేటాయించి, కేంద్రం ఆమోదానికై పంపడం జరిగింది.

'ఆయిల్‌బెర్త్' నిర్మాణానికి అయ్యే వ్యయం ఎనిమిది కోట్లు అని అంచనా వేశారు. ప్రస్తుతం ఈ పోర్టర్ హార్బర్‌లో ఇనుప ఖనిజం బెర్త్‌కు మాత్రమే అవకాశం కల్పించారు.

పోర్టర్ హార్బర్‌లో ఇనుప ఖనిజం హాండ్లింగ్ కెపాసిటీని ఏడాదికి 120 లక్షల టన్నులకు పెంచడానికి, 1.5 లక్షల డెడ్ వెయిట్ టన్నుల నౌకలకు హార్బర్ సౌకర్యాలను విస్తరించడానికి 50 లక్షల రూపాయల చొప్పున రెండు మొత్తాలకు బడ్జెట్ అంచనాలలో అవకాశం కల్పించారు.

ఈ రెండు పనులకు అయ్యే ఖర్చు అంచనాలు వరుసగా 550 లక్షలు, 590 లక్షల రూపాయలు. ప్రస్తుతం ఈ పోర్టర్ హార్బర్‌ను ఏడాదికి 80 లక్షల టన్నులు హాండిల్ చేయడానికి లక్ష డెడ్ వెయిట్ టన్నుల నౌకలు అగడానికి వీలుగా డిజైన్ చేయడం జరిగింది.

బడ్జెట్‌లో కేటాయింపులు చేసిన ముఖ్యమైన ఇతర పోర్టర్ హార్బర్ పనులు.

(రెక్లెయిమింగ్ (544 లక్షలు), డ్రేక్ వాటర్ నిర్మాణం (76 లక్షలు), ముడిఖనిజం బర్త్ (113 లక్షలు), కన్వేయర్ సిస్టం (76 లక్షలు); ఈ పథకాలన్నీ ముగింపు దశలో వున్నాయి.

సి. పి. ఐ. వలంటీర్ల కవాతుపై నిషేధం

శ్రీ వాసిరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు లారీలు తిప్పడంలో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగించినపుడు, దాని విషయమై ప్రభుత్వం జాగ్రత్తగా గమనించదగిన విధంగా వ్యవహరిస్తుందని సభ నాయకుడు శ్రీ పి. కృష్ణమూర్తియాదు నేడు శాసనమండలిలో హామీ ఇచ్చారు.

సి. పి. ఐ. పదవ మహాసభల సందర్భంగా వాలంటీర్లకు లారీ కవాతు నేర్పేందుకు కొన్ని రోజులకు పరిమితంగా అనుమతి ఇవ్వడం జరిగిందని. మహాసభలు కూడా పూర్తయ్యాయని మంత్రి తెలియజేశారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ కె. రోశయ్య, ఎ. చంగల్‌రెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి పై సమాధానం చెబుతూ. కవాతు నేర్పించడంవల్ల ప్రజలకు అంతరాయమేదీ కలుగలేదని అన్నారు

శ్రీ చంగల్‌రెడ్డి తీర్మానంపై ప్రసంగిస్తూ "జన సేవాదళ్" పేరిట అవలంటీర్లు దళాలకి కవాతు నేర్పించే కార్యక్రమం కొనసాగే అవకాశం వుందని ఒక ఇంగ్లీషు పత్రికలో వచ్చిన వార్తను సభలో చదివి వినిపించారు.

కౌన్సిల్‌లో చలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— శ్రీ డి. ఎస్. పి రెడ్డి: మాటలు కోటలు దాటినట్టు రాజ్యం పాలించడం సాధ్యంకాదు.

శ్రీ డి శివరాజపురాజు. మంత్రులలో పాటు విద్యా వ్యవస్థ మారిపోతున్నది. పంచాయితీరాజ్ నుంచి విద్యను తీసివేస్తే జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎవరూ పోటీ చేయరు. వారి ఎన్నికలు ఐదేళ్ళకు చేయడమే.

"రష్యా నాయకత్వంలో మార్పులేదు"

సోవియెట్ మంత్రి వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 4— సోవియెట్ యూనియన్‌లో నాయకత్వం మార్పు అనేదేమీ లేదని సోవియెట్ భారీ పరిశ్రమల మంత్రి ఎన్. వి. గోల్డిన్ నేడు చెప్పారు.

కమ్యూనిస్టువారి కార్యక్రమ లియోనిడ్ బ్రెజ్నెవ్ మంచి ఆరోగ్యంతో వున్నారని, అయన ఇప్పుడు పథకాలు మామూలుగానే నిర్వహిస్తున్నారని బిలాయ్‌పుర్ విలేకరుల బృందానికి గోల్డిన్ చెప్పారు.

శ్రీ బ్రెజ్నెవ్ అస్వస్థులుగా వున్నారని, నాయకత్వం మార్పు అనివార్యమని పశ్చిమ దేశాల పత్రికలలో వెలువడిన వార్తలను గురించి ప్రశ్నించగా, "మీరు సోవియెట్ పత్రికలుకూడా చదవాలి! శ్రీ బ్రెజ్నెవ్ ప్రకటనలు, సందేశాలు తరచు సోవియెట్ పత్రికలలో వస్తుంటూనే వున్నాయి ప్రపంచంలో అతి పెద్దదైన కిరోవ్‌నాగ్ ఉక్కు కర్మాగారం కొలిమి ప్రారంభం సందర్భంగా శ్రీ బ్రెజ్నెవ్ ఇటీవల సందేశం పంపారు" అని గోల్డిన్ సమాధానం చెప్పారు. శ్రీ గోల్డిన్ కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు.

బిలాయ్ ఉక్కు కర్మాగారంలో పని చేస్తున్న భారతీయ ఇంజనీర్లు, టెక్నీషియన్ల సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని అయన ప్రశంసించారు. బిలాయ్‌లో ప్రస్తుతం 12 మంది సోవియెట్ సాంకేతికజ్ఞులు మాత్రం సలహాదారులుగా పనిచేస్తున్నారని అయన చెప్పారు. సోవియెట్ యూనియన్ ఉక్కు పరిశ్రమలో తాడా పరిశోధనల గురించి వారు భారతీయ ఇంజనీర్లకు సలహాఇస్తున్నారని అయన చెప్పారు

ఉక్కు పరిశ్రమలో ప్రవేశపెట్టిన ఈ ఆధునిక పద్ధతులు ఆహారంగా బిలాయ్ కర్మాగారాన్ని విస్తరించడం, జరుగుతుంది. ఇండో-సోవియెట్ సహకారానికి చక్కటి ఉదాహరణగా వున్న బిలాయ్ కర్మాగారం ఎన్నో ఆటంకాలను అధిగమించి. లాభాలు గడించిందని గోల్డిన్ అన్నారు.

రాష్ట్రవార్షిక పెట్టుబడి పెరిగే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— ప్రణాళికా సంఘం ఇప్పటి వరకు నిర్ణయించిన 16 రాష్ట్రాల వార్షిక పెట్టుబడులు 1975-76 సంవత్సరానికి అంతకుముందు ఏడాదికన్నా 370 కోట్లు అధికంగా వున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ప్రణాళికా సంఘం ఇంకా సొమ్ము మొత్తాన్ని నిర్ణయించవలసివుంటే, రాష్ట్రానికి పెట్టుబడి 160 కోట్ల రూపాయలు వుండవచ్చని ముఖ్యమంత్రి సూచించారు.

పెట్టుబడులు పెరిగిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా వుంది.

1975-76 లో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి వివరాలు వచ్చే మార్చిలో ఆయా బడ్జెట్‌లు ప్రతిపాదించేవరకు తెలియవు.

నెల్లూరు జిల్లా వాగులో ఇద్దరి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 3— నెల్లూరు జిల్లా ఉదూరు తాలూకాలో గతనెల 30వ తేదీన ఒక వాగులో అయిదుగురు ప్రయాణం చేస్తున్న పడవ మునిగిపోగా ఇద్దరు గల్లంతయ్యారని వేడిక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

పడవవాని సహాయంలేకుండా వారు నదిదాటేందుకు ప్రయత్నించగా ఈ దుర్ఘటన జరిగిందని ఆ సమాచారంలో పేర్కొన్నారు. వారు వంటపాలెం నుంచి స్వగ్రామం వరగాలి వెళ్ళే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. మిగిలిన ముగ్గురు ప్రయాణీకులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు.

ఢిల్లీ అల్లర్లలో మొత్తం పదిమంది మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— నగరంలోని జమా మసీదు ప్రాంతంలో ఉద్రిక్త కొనసాగుతున్నది. నిన్న జమామసీదు అధిపతిని అంతరంగిక భద్రతా చట్టంకింద అరెస్టుచేయడంతో కోపోద్రిక్తులైన జనం దౌర్జన్యకాండ జరిపిన విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంలో జరిగిన అల్లర్లలో పదిమంది మరణించారు. దాదాపు 100 మంది గాయపడ్డారు.

నిన్న రాత్రి ఆసుపత్రిలో గాయాలకు ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య పదికి పెరిగింది. గాయపడిన వారిలో కొందరు ఇప్పటికి ప్రమాదస్థితిలోనే వున్నారు

ఢిల్లీలోని ప్రాంతంలో కొత్తగా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్టు సమాచారం అందలేదు.

జమామసీదు ప్రాంతంలో కర్ఫ్యూ రెండు ఉదయం ఎడుగంటలవరకుకొనసాగుతుంది. కాని, సదర్ బజారు ప్రాంతంలో కర్ఫ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ పారిశ్రామిక ప్రణాళిక, నల్గొండ.
పరికరముల సరఫరాకు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపర్చిన చితపనిముట్లు సరఫరా చేయుటకొరకు దూపి కోటులో సీలు వేసిన టెండరు డిప్యూటీ డైరెక్టర్, ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టులఆఫీసర్, రూరల్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టు, నల్గొండ వారికి 15 2. 75 సా: 3.00 గంటలకోసరకు అందునట్లు కొంట మైనది.

1 బ్లోయర్సు	12"F&B
2 క్రాంప్స్	6'
3. క్రాంప్స్	4'
4. టెంచివైస్	4"
5. టెంచివైస్	6"
6. స్మెడ్జిహామర్స్	16 Lb
7. స్మెడ్జిహామర్స్	12 Lb
8. స్మెడ్జిహామర్స్	10 Lb.
9. స్మెడ్జిహామర్స్	8 Lb.
10. హాండ్ సాలు	5 అడుగులు
11. హాండ్ సాలు	4 అడుగులు
12. హాండ్ సాలు	3 అడుగులు
13. హాండ్ సాలు	2 అడుగులు
14. హాండ్ సాలు	1½ అడుగులు
15. స్క్రైబ్ స్క్వేర్స్	
16. బ్రయాంగిలర్ ఫైల్స్	8"
17. హాండ్ డ్రిల్లింగ్ మెషిన్లు (కార్బెంటర్)	
18. టెంచివైస్ డ్రిల్లింగ్ మెషిన్లు	
19. స్పానర్ సెట్సు	
20. లెగ్ వైస్	
21. టాప్ అండ్ డై సెట్సు	

సరఫరా చేయవలసిన మొత్తం పనిముట్లు, విలువ సుమారు రు.50 000 (రూ పై వేల రూపాయలు మాత్రం) తేదీ 31-3-75 తేదీలోగా పనిముట్లు సరఫరా చేయవలెను. టెండరు ఫారములు, వరతులు, నిబంధనలు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్, ఆర్. ఐ. పి నల్గొండ వారిసుండి 6-2-1975 తేదీ లోగా రు. 5 25 (రదు రూపాయల ఇరవైఐదు పైసలు మాత్రం) రొఖముగా లేక మరి అర్డరు ద్వారా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) పొందవచ్చును.

టెండర్లు 15-2-75 సా 3-00 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

సరఫరా చేయవలసిన సామగ్రి ఓలువలో 2..% వంతున ధరావతును ప్రభుత్వమునకు చెలాను ద్వారా, వరతులు, నిబంధనలలో తెలియపర్చిన హెడ్ ఆఫ్ అకౌంటునందు చెల్లించవలెను.

ఫర్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్,
ఏ పి. హైదరాబాద్.

DIPR&T/135/Advt/75

జిల్లాలలో ధాన్యం,బియ్యం రవాణాపై ఆంక్షల రద్దు

కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి).

హైదరాబాద్, ఫిబ్రవరి 4—జిల్లాలలో ఒక ప్రదేశంనుంచి మరొక ప్రదేశానికి బియ్యం. ధాన్యం స్వేచ్ఛగా రవాణాకు అనుమతించడానికి చెక్‌పోస్టులను తొలగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు రెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నిన్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సమాధానంచెబుతూ ఈ విషయం తెలియ జేశారు.

ముఖ్యమంత్రి సమాధానం చెప్పిన తర్వాత సవరణలకు తిరస్కరించి సభ వారు తీర్మానాన్ని ఆమోదించారు.

మిల్లర్లు, రైతులు తమ ఉత్పత్తులను ఇతర జిల్లాలకు పంపడానికి అనుమతించగలరని, అయితే వారు తమ లెవీ చెల్లించిన తర్వాత ఈ ఉత్పత్తుల రవాణాకు అయా జిల్లాల కలెక్టర్లనుంచి సర్టిఫికెట్ పొందవలసి వుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వం అమలు జరపవున్న వివిధ కార్యక్రమాలు, ఎత్తకొల గురించి అసెంబ్లీలో చెప్పిన విషయాలను అయన పునరుద్ఘాటించారు.

రాష్ట్రంలో మరి రెండు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్

రాష్ట్రంలో మరి రెండు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ పని చేయుడానికి యూనివర్శిటీ (గ్రాంట్స్ కమిషన్ అనుమతించినదని అయన వెల్లడించారు.

అయితే ఈ సెంటర్లను ఎక్కడ నెలకొల్పాలన్న విషయమై యూనివర్శిటీలు సంగ్రహ నిర్ణయం గైకొనవలసి వుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సెంటర్స్‌కు కావలసిన వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించ గలదని అయన చెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యలు

ఉపాధ్యాయుల సమస్యలు పరిశీలించడానికి ఒక యంత్రాంగాన్ని నెలకొల్పగలనని శ్రీ వి. వి. రాఘవాచారికి శ్రీ వెంకటరావు హామీనిచ్చారు. 1975 మహిళా సంవత్సరంగా పరిగణిస్తున్నందువల్ల ఈ ఏడాది చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ప్రధాని నుంచి తనకు ఒక లేఖ అందినదని. ఈ సందర్భంలో కార్యక్రమాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తున్నదని శ్రీమతి కమల కుమారికి ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రికి "మహాకృషి చక్ర" బిరుదు

పెక్కు పథకాధినియమంలో కేంద్రాన్ని ఒప్పించినందుకు ముఖ్యమంత్రి "మహాకృషి చక్ర" బిరుదు పొందడానికి అర్హుడని శ్రీ యజనారాయణ అన్నారు. అయితే కడచిన ఏడాదిలో దోల్పిలే ధరలు ఎంత పెరిగినదీ తెలియజేయాలని అయనకోరారు.

(పొక్కూరి మెంటు ధర చాలా తక్కువగా వుండడమే బియ్యం ధర పెరుగుదలకు కారణమని అయన అన్నారు.

చర్చ వివరాలు

కేంద్రం నుంచి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సహాయం సంతృప్తికరంగా అందడంలేదని కొన్ని పలువురు కాంగ్రెస్ సభ్యులు ఫిర్యాదు చేయగా, రాష్ట్ర మంత్రి వర్గం అనివిలకి ఆశ్రయమైనదని ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలతో శాసనసభలోని గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తెలిపే తీర్మానంపై కొన్ని నాల్గవ రోజు చర్చజరిగింది.

కొన్ని చర్చలో పాల్గొన్న 14 మంది ప్రధానంగా తమతమ నియోజక వర్గాలలోని సమస్యలను చర్చించడంలో ఎక్కువ ప్రాధాన్య మిచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ టి జుల్లయ్య కొన్న చర్చను ప్రారంభిస్తూ రాజమండ్రిలో మినీ-పేపర్ మిల్లును ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినప్పటినుంచి ఏపువులకు పరిగడ్డి లభించడం లేదని అన్నారు.

సులభంగా లభ్యమయ్యేపరిగడ్డి ఈనాడు మంచి నూరు రూపాయలైనదని. మిల్లు ఉత్పత్తి ప్రారంభిస్తే అసలు గిడే దొరకక ఎలువుల మేరకు ఇబ్బంది కాగలదని, అందువల్ల పశువుల ఆహారతయారీ కేంద్రం ఒక దానిని రాజమండ్రిలో నెలకొల్పాలని అయన కోరారు.

రాష్ట్రంలో విద్యుతుల చెడగ నివారించడానికి జిల్లా, కేంద్రాలలో వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేయాలని శ్రీ బుల్లయ్య కోరారు

కాంగ్రెసుసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగిస్తూ వాగాడునసాగర్ నుంచి కాల్వలను దర్శించడానే బిలిపేయబడుతుండా పొచిలి, కరిగిరి, కందుకూరు వరకు పొడిగించాలని కోరారు.

రాష్ట్రంలోను, దేశంలోను రైతులవద్ద ప్రతి పల్లలు పడిపున్నవని వాటికి తగు మార్కెట్ లేక గిట్టుబాటుకుతున్న తరుణంలో 25 కోట్లు ఎచ్చించి. వాకిస్తాన్ నుంచి ప్రత్తిని దిగుమతి చేసుకొనడానికి ఒప్పందాలు కుదుర్చుకొనడం ఎవరి ప్రయోజనాలకు? అని అయన ప్రశ్నించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు రెడ్డి రోశయ్య కూడా తన ప్రసంగంలో ఇదే ప్రస్తావించారు

జనసంఘ సభ్యుడు శ్రీ డి సూర్యప్రకాశరెడ్డి ప్రసంగిస్తు శ్రీ వెంకటరావు మంత్రివర్గం అనివీలకి ఆలయమైనదని, ఆరోపిస్తూ మంత్రులందరు తమ అస్తాపాస్తులను ప్రకటించి, నిజాయితీ నిరూపించుకోవాలని కోరారు.

లోక్‌పాల్, లోక్ అయుత్ వ్యవస్థను వెంటనే ప్రారంభించాలని కోరారు.

స్థానిక నిర్వహణకి రాష్ట్రపతి ఉత్తర్వులు ఇంకొక రెండు నెలలో వస్తాయని ముఖ్యమంత్రి ఇటీవలపేర్కొన్న అంశాన్ని శ్రీ ప్రభాకరరెడ్డి ప్రస్తావిస్తూ, ఇందులో ఏదో గూఢచర్యజాణి వున్నదని ఆరోపించారు.

రాష్ట్ర విద్యాశాఖలో విపరీతంగా బదీలీలు జరుగుతున్నాయని. దాంకి ఆ శాఖ మంత్రిగారి దాధ్యత వున్నట్టు ఆ శాఖ డైరెక్టర్ స్వయంగా తనకు తెలియజేశారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఆ శాఖలో బదిలీకి ఎనిమిది వేలు, బదిలీ విలువుదలకు అరు వేలు తీసుకుంటున్నారని అయన ఆరోపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ రోశయ్య ప్రసంగిస్తూ కేంద్రానికి మన రాష్ట్రం ఇస్తున్న ధాన్యం ధరల విల్లింపులో కూడా అన్యాయం జరుగుతున్నదని అన్నారు.

పంజాబ్ వారికి క్వింటాలికు 145, బీహార్ కు 143 చెల్లించి, మనకు 139 మాత్రమే చెల్లించడంవల్ల ఏడాదికి నాల్గు కోట్ల రూపాయలు మన ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని అన్నారు.

ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో కోటి రూపాయలు పెచ్చించి ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకొనడంలోని ఔచిత్యాన్ని అయన ప్రశ్నించి దీని విషయాన్ని పునరాలోచించాలని కొందరు కోరారు.

ఆ కోటి రూపాయలు నాగార్జునసాగర్‌కు ఖర్చు చేస్తే 50 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగలదని వారు పేర్కొన్నారు.

ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ రామచంద్రం ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, విప్లవం తప్పదని హెచ్చరించారు

ప్రపంచ మహిళా సంవత్సరం పండగ్గా మహిళా సదస్సుమం పథకాలు విరివిగా చేపట్టాలని కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి కొండా పార్వతిదేవి కోరారు.

శ్రీ ఎం. జె మాణిక్యారావు (పి. డి. ఎఫ్.) చర్చలో పాల్గొంటూ పేదలకు మిగులు భూములను పంపిణీ చేసి, వారికి సమష్టి వ్యవసాయ పద్ధతులపట్ల ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

పంచాయతీరాజ్‌నుంచి విద్యను తొలగించాలని అయన సూచించినప్పుడు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మంత్రులు మారినప్పుడల్లా విద్యావ్యవస్థ మారే ధోరణి ప్రమాదమని శ్రీ డి. శివరామరాజు (పి డి ఎఫ్.) హెచ్చరించారు.

శ్రీ డి.ఎల్.ఎన్. రాజు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ హరిజన, గిరిజనులకు గృహ వసతికోసం ఉపర పోషణార్థం వృత్తులు కల్పించినప్పుడే నార్థకత పెంచుతుందని అన్నారు.

శాసనసభ కరవుప్రాంతంగా ప్రకటించాలని శ్రీ మార్పు భాలకృష్ణమ్మ (పి.డి ఎఫ్) కోరారు.

ఒక్క సంవత్సరంలో శ్రీ వెంగళరావు మన రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తువైపుకు తీసుకొని వెళ్ళారని. శ్రీ ఎ అర్. భాస్కర్ ప్రశంసించారు.

దెప్పడానికి ఏముంది? చిప్ప ప్రయోజనం ఏముంది? అంటూ ప్రారంభించి శ్రీ కె. కోటేశ్వరరావు (పి. డి. ఎఫ్) విద్యాశాఖ మంత్రిని తీవ్రంగా విమర్శించారు.

శ్రీ టి. ఓదయ్య (కాంగ్రెసు) ప్రసంగిస్తూ. రాయలసీమలో భూసార్య జలాల సంపదను వెలికితీసే కార్యక్రమం చేపట్టాలని కోరారు.

కొత్తగూడెం కేంద్రం ప్రారంభోత్సవ వ్యయం

విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ రాజారామ్‌చే ఆరోపణల ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—కొత్తగూడెం 'బి' థర్మల్ విద్యుత్ కేంద్రం ఇటీవల ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పెద్దఎత్తున అడ్వర్‌టైజ్‌మెంటు ఇవ్వడంద్వారా విద్యుచ్ఛక్తి బోర్డు విలువైన ధనాన్ని వృథాపెట్టలేదన్న ఆరోపణను విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ జి రాజారామ్ ఎన్నో ఖండించారు.

రాష్ట్రశాసనసభలో నిన్న శ్రీ సి హెచ్. పరశురామానాయుడు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ, 50 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన పెద్ద విద్యుత్ కేంద్రం ప్రారంభోత్సవం ప్రదర్శనకి, ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా విద్యుచ్ఛక్తి కొరత వున్న సమయంలో కొంత ఖర్చుపెట్టడం మామూలని మంత్రి చెప్పారు.

బోర్డు వివేచన లేకుండా ఖర్చు పెట్టిందని శ్రీ ఎ. శ్రీరాములు, పత్రికలపట్ల పక్షపాత చూపినట్లు శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన ఆరోపణలను మంత్రి ఖండించారు. అ మొత్తం కేంద్రాన్ని దేశంలో అయారైన కడిలిగాలలో నిర్మించినందుకు గర్వపడాల్సిన విషయమని అయన అన్నారు.

అడ్వరైటైజ్ మెంట్లకు పెట్టిన ఖర్చులో ఎక్కువ భాగం యంత్రాలు సప్లయి చేసిన వారు భరించి నందున, విద్యుచ్ఛక్తి బోర్డు వంతు ఖర్చు చాలా తక్కువని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో అయిదు ఉన్ని దుప్పట్ల ఫ్యాక్టరీలు

ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు మంత్రి శ్రీ కేశవులు వెల్లడి

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—రాష్ట్రంలో ఉన్ని దుప్పట్ల ఉత్పత్తిచేసే అయిదు పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు చేనేత వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు మొన్న ఇక్కడ చెప్పారు.

సాయుధ దళాలు ఉపయోగించే దుప్పట్లలో 80 శాతం దుప్పట్లు ఆంధ్రప్రదేశ్ నుంచి సేకరించిన ఉన్నితో తయారుచేసినవని శ్రీ కేశవులు తెలియజేశారు. కాని తమ ఉన్నికి గొర్రెల పెంపకందార్లకు న్యాయమైన ధర రావటంలేదని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఆ ఉన్నిని కొని, తమ రాష్ట్రాలలో దుప్పట్లు తయారు చేయటమే అందుకు కారణమని మంత్రి అన్నారు.

అయిదు పరిశ్రమలను గనుక ఏర్పాటు జేస్తే, గొర్రెల పెంపకందార్లకు గిట్టుబాటు ధర రావడమే కాకుండా, మరి పెక్కుమందికి ఉపాధి కలుగుతుందని అయన చెప్పారు.

10వ అఖిల భారత నృత్య, సంగీత పోటీలు

హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4—హైదరాబాద్ వై. ఎం. సి. ఎ. ఏర్పాటు చేసిన, నవ్యనాటక సమితి నిర్వహించిన 10 వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలకు గత జనవరి 31వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భవనం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

యువకులలో కళాభిరుచిని పెంపొందించడానికి ఆ సంస్థ చేస్తున్నకృషిని శ్రీభవనం ప్రశంసించారు. సమితికి రాష్ట్ర ప్రభుత్వం సహకారం వుంటుందని అయన హామీ ఇచ్చారు.

సభలో శ్రీయుతులు వి. నారాయణరావు, బి. బాలముకుందరెడ్డి, డి.ఎస్. చిన్నదొర, టి.ఎన్. రాఘవేంద్రరావు, వి. నరసింహారావు ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రచురించిన సూచనీరను వజీరీసుల్తాన్ బేగం పెని డైరెక్టర్ శ్రీ ఎఫ్. రెహమాన్ ఆవిష్కరించారు.

"మా తెలుగు తల్లికి మల్లెపూదండ" అన్న గేయ పఠనంతో ఆ సభ ప్రారంభించారు. కుమారి ఎం. జయలక్ష్మి ఆగీతాన్ని గానం చేశారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రపతి, యు.సి. గవర్నర్ తదితరుల నుంచి సందేశాలు వచ్చాయి. తరువాత సీనియర్ కళాకారులు కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు.

కాకినాడ, ఫిబ్రవరి 4— రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆంధ్రశాఖ) కార్యవర్గ, ప్రత్యేక అహ్వానితుల సమావేశం అతి ముఖ్య విషయాలు చర్చించడానికి ఈ నెల 7వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కాకినాడ మున్సిపల్ రహదారి బంగ్లాలో శ్రీ గొలు లక్ష్మన్న అధ్యక్షతన జరుగుతుంది.

ప్రతి రైతుల సమస్యల పరిష్కారం: శ్రీ రఘురామయ్య హామీ

("ఆంధ్రజ్యోతి"ప్రత్యేక ప్రతినిధి)

చిలకలూరిపేట, ఫిబ్రవరి 4— దేశానికి రైతు వెన్నెముకయని. రైతుకు సేవచేయడమంటే, వాణిజ్యవర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాలకు సేవచేయడమేనని కేంద్ర వార్తమంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య నే డిక్కడి అన్నారు.

చిలకలూరిపేట వాణిజ్యమండలి సన్మాన సభలో ప్రసంగిస్తూ రైతుకు, వ్యాపారస్తులకి మధ్య అవినాభావ సంబంధం ఉన్నదని, జోడెద్దుల వంటి వారని, జాతి రథాన్ని నడిపించడానికి, ఈ జోడెద్దుల వంటివారు సుశిక్షితంగా, సుసంపన్నంగా, సుభిక్షవంగా ఉండాలని, అప్పుడే దేశం సుఖశాంతులతో అలరారగలదని అయన చెప్పారు.

కడచిన రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో తన పియోజకవర్గ ప్రజలకు తాను ఇదే లక్ష్యంతో కృషి చేస్తున్నానని, భవిష్యత్తులో కూడా తన పద్యుక్త ధ్యానాన్ని నెరవేరుస్తానని శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రతి ఏడాదించే రైతుల ఇబ్బందుల పరిష్కారానికి కృషిచేయాలనని అయన హామీ యిచ్చారు.

చిలకలూరిపేట వాణిజ్యమండలి. అహ్వాన సంఘాల తరపున శ్రీ రఘురామయ్య, శ్రీ సిందేకుకు మెమొరాండం సమర్పించారు. వాణిజ్య మండలి అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ బచ్చు సత్యనారాయణ. శ్రీ కె సత్యనారాయణ, అహ్వాన సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ బచ్చు రామలింగం ఈ మెమొరాండాలను సమర్పించారు.

ప్రత్తికి గిట్టుబాటుధర నిర్ణయించాలని, ఎరువులు సకాలంలో సప్లయిచేయాలని, చౌకడిపోలు పెట్టాలని, కల్తీసిరోధక చట్టంలోని లోపాలను సవరించాలని ఆ మెమొరాండంలో కోరారు.

గుంటూరులో ఘనస్వాగతం

నేటి ఉదయం సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో కేంద్ర మంత్రులు శ్రీ కె. రఘురామయ్య శ్రీ ఎ. పి. సిందేలు ఇక్కడకు వచ్చినప్పుడు రైల్వే స్టేషన్‌లో వారికి ఘన స్వాగతం లభించింది.

గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చిలయ్య. పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్దిశుదర్శనం, మాజీ శాసన సభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ నూతలపాటి హనుమంతరావు, గుంటూరు ఎం ఎల్.ఎ. శ్రీమతి విజయ రామానుజం ప్రభృతులు ఘనస్వాగతం చెప్పిన వారిలో ఉన్నారు.

వేలాది కార్యకర్తలు కేంద్ర మంత్రులను చిలకలూరిపేట తీసుకెళ్ళారు. దారిలో 20 మైళ్ళ పొడవునా పెక్కు గ్రామాలలో కేంద్రమంత్రులకు ప్రజలు ఘనస్వాగతం చెప్పారు.

చిలకలూరిపేటలో

చిలకలూరిపేట సరిహద్దులో ఎ. ఎం. వి. రెసిడెన్షియల్ హైస్కూలు వద్ద శ్రీ ఆన్ చేపిడ్ నాయకత్వాన దాలదాలికలు మంత్రులకు స్వాగతంచెప్పారు.

చిలకలూరిపేట శాసనసభ్యుడు శ్రీదొబ్బా సత్యనారాయణ, కేంద్ర మంత్రులకు, రాష్ట్ర మంత్రి శ్రీ చొక్కారావులకు స్వాగతం చెప్పారు.

తెనాలి స్టేషన్‌లో

తెనాలి, ఫిబ్రవరి 4— కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి ఎ పి. సిందేలు సర్కారీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీనుంచి గుంటూరు వెడుతూ ఇక్కడకు వచ్చినపుడు తెనాలి రైల్వే స్టేషన్‌లో ఎలుపుకు ప్రముఖులు వారికి ఘనంగా స్వాగతం చెప్పారు.

మంత్రులకు స్వాగతం చెప్పినవారిలో ఈ క్రిందివారు వున్నారు:

శ్రీయుతులు నన్నపనేని వెంకటరావు, యడ్లపాటి వెంకట్రావు తెనాలి మార్కెటింగ్ కమిటి చైర్మన్ ఆలపాటి సూర్యనారాయణ, పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు టి. సుబ్రహ్మణ్యం. అర్బన్ బ్యాంకి అధ్యక్షుడు ఆలపాటి ధర్మారావు, పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు. పలువురు విద్యార్థి కాంగ్రెసు నాయకులు

శ్రీ రఘురామయ్య కొద్ది నిమిషాలు తెనాలిలో అగిన తర్వాత గుంటూరు వెళ్ళారు.

23 నుంచి నిజామాబాదులో ఎగ్జిబిషన్ ప్రారంభం

నిజామాబాదు, ఫిబ్రవరి 4— నిజామాబాదు పట్టణంలోని జిల్లా వాడి హైస్కూలు పాత మైదానంలో ఈనెల 23 నుంచి ఎగ్జిబిషన్‌ను నిర్వహించుటకు నిర్ణయించారు. ఇందుకై ఏర్పాటైన కమిటీలో ప్రభుత్వ అధికారులు, అనధికారులు కలరు.

ఆంతరంగిక భద్రతా చట్టంకింద లారీ యజమాని అరెస్టు

ఆహారధాన్యాలు దొంగరవాణా చేస్తున్నాడన్న ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4— తమిళనాడుకు ఆహారధాన్యాలు దొంగ రవాణా చేస్తున్నారన్న ఆరోపణపై త్రిరాజకీయ కేంద్రానికి చెందిన ఒక లారీ యజమాని అంతరంగిక భద్రతా చట్టంకింద గత నెల 31 వ తేదీన అరెస్టుచేశారు. అ ఇద్దరు లారీ డ్రయివరు, యజమాని.

విశాఖ విభాగం సిబ్బంది గత గురువారం నాడు పిడామూరాడ్ జిల్లాలోని మిట్టపూర్ కొండవద్ద మహారాష్ట్రకు 32 క్వింటాళ్ల ధాన్యం దొంగ రవాణా చేస్తున్న 48 గాడిదలను పట్టుకొన్నారు. 13 760 రూపాయల విలువజేసే ధాన్యం. గాడిదలను స్వాధీనం చేసుకొన్నారు. ఒకనిని అరెస్టుచేసి నిడదవోలు పోలీసుస్టేషన్‌లో కేసు రిజిస్టరు చేశారు

ఆదేరోజున దొంగరవాణా నిరోధకశాఖ సిబ్బంది అనంతపురం జిల్లాలోని బొమ్మనహాళ ప్రాంతంలో కర్నాటక రాష్ట్రానికి 120 బస్తాల ధాన్యం దొంగరవాణా చేస్తున్న 19 ఎడ్లబండ్లను పట్టుకున్నారు. బండ్లు. ఎడ్లతోపాటు 14 వేల రూపాయల విలువ చేసే ధాన్యం కూడా స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా 17 మందిని అరెస్టుచేసి కేసు రిజిస్టరు చేశారు.

ప్రభుత్వానికి తెలంగాణా విద్యార్థుల అల్టిమేటమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4— ఈ ఏడాది హార్వీలోగా వరంగల్లు పట్టణానికి మంచి నీటి పథకం నిమిత్తం భూలు విడుదల చేయకపోయే పక్షంలో కాంటియర్ ఉద్యమం ప్రారంభింపగలమని తెలంగాణా విద్యార్థి కాంగ్రెస్ ఉన్న ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

గుంటూరు టెన్నిస్ పోటీలలో కృష్ణన్‌కు రెండు టైటిల్స్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 4— ఆంధ్రప్రదేశ్ 10 వ వార్షిక ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రామనాథన్ కృష్ణన్ 6-4. 6-2 స్కోరుతో సరేంద్ర సింగ్‌ను ఓడించి సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నారు.

గోస్వామిలో కలిసి సరేంద్రసింగ్. బలరామసింగ్‌లను 6-4 6-0 స్కోరుతో ఓడించి డబుల్స్ టైటిల్‌కూడా అయన పొందారు.

త్రమరి నసీమల్ ఖాన్ బహుమతులు పంచిపెట్టారు. కమర్షియల్ టాక్సెస్ కమిషనర్ శ్రీ ఎ. కృష్ణస్వామి అధ్యక్షత వహించారు.

పోటీల నిర్వాహక సంఘం కార్యదర్శి శ్రీ అర్. కె. వి. రమణశాస్త్రి నివేదిక సమర్పించారు. జిల్లా కలెక్టరు శ్రీ కె చంద్రయ్య సూవనీర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ప్రముఖ టెన్నిస్ క్రీడాకారులు శ్రీయుతులు నాడుపంచి నారాయణమూర్తి, పి. ఆర్. వి. వి. ఎస్. ప్రసాద్, ఎస్. కృష్ణస్వామి, ఎం. జానకి రామయ్యలను సన్మానించారు. శ్రీ ఎస్. నారాయణ మూర్తికి 1116 రూపాయల నగదును బహూకరించారు.

శ్రీ పి. హరనాథ్ బాబు వందన సమర్పణ చేశారు.

ఇతర ఫైనల్స్ పోటీల వివరాలు

జూనియర్ సింగిల్స్‌లో టి. చంద్రశేఖర్ (మద్రాసు), ఏలూరుకు చెందిన టి. ఉమామహేశ్వరరావును 6-3. 6-2 స్కోరుతో ఓడించారు. త్రీం సింగిల్స్‌లో సుపన్‌దాస్ (గౌహతి), బొబ్బిలికి చెందిన బుమారి రాజిని 6-4. 6-0 స్కోరుతో ఓడించారు. వెటరన్ సింగిల్స్‌లో ఇసాక్ దాస్ 6-2, 6-2లో అదివిష్ణుమూర్తిని ఓడించారు. వెటరన్ డబుల్స్‌లో ఇసాక్ దాస్. అదివిష్ణు జంటపై జె. వీరభద్రరావు. డి.సత్యనారాయణలను 6-3. 3-6. 6-2 స్కోరుతో ఓడించారు.

బలరామసింగ్, రాదుంమ్మి, అదివిష్ణు మూర్తిలకు ప్రత్యేక బహుమతులు యిచ్చారు.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, యన్.యస్.సి. సర్కిల్, జగ్గయ్యపేట.

చిట్ టెండరు నోటీసు

నెం. 13/74-75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను వేరువేరుగా సీలు వేసిన టెండర్లు వారు I. II మరియు III పి డబ్ల్యు డి. రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలనుంచి 20-2 75 తేదీ సాయంత్రం గం. 4.00లు వరకు దిగువ సంతకముచానే తీసుకొనబడి తిరిగి అదేరోజు సాయంత్రం గం. 4.30లకు అన్నటికి హాజరుగా వున్న కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

వ. నెం.	పని యొక్క పేరు	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్ సొమ్ము	టెండర్ఫారం వెల	కంట్రాక్టు కాలము	కంట్రాక్టు తరహా
1	యన్.యస్. లెఫ్ట్ మెయిన్ కెనాల్ యొక్క కి.మీ. 94 95 (ch 104 70 of పై 59/0) వద్దఅండర్ టన్నెలు యొక్క అప్రోచీలను లైనింగ్ పని.	రు. 75.000/-	రు. 1125/-	రు. 30/-	3 నెలలు	L. S.
2.	యన్.యస్. లెఫ్ట్ మెయిన్ కెనాల్ యొక్క కి మీ 103 00 (పై 64/0) వద్ద అండర్ టన్నెలీ యొక్క అప్రోచీలను లైనింగ్ పని.	65.300/-	1000/-	30/-	3 నెలలు	L. S.
3	యన్ యస్ లెఫ్ మైన్ కెనాల్ యొక్క కి. మీ. 107.82 (పై 67/0) అండర్ టన్నల్ యొక్క అప్రోచీలను లైనింగ్ పని.	రు 800/-	1140/-	30/-	3 నెలలు	L. S.
4	బ్లాకు నెం 16 పెనుగంచిప్రోలు మేజరు యొక్క కి మీ. 2 44 నుంచి 4 60 (ch 80 000 నుంచి 151 000) వరకు ఎర్త్‌వర్క్ ఎక్స్‌కావేషన్ మరియు ఈమేజరుపై కి.మీ. 2.76 (ch. 90.0 వద్ద ఒక అండర్ టన్నల్ నిర్మించుటకోసమే.	94 000/-	1410/-	30/-	5 నెలలు	L. S.
5.	16-17 వ డ్రాంచి కెనాల్‌యొక్క కి.

రు. 1,00,000 (ఒక లక్ష)

గెలుపొందడానికి ప్రతి పరాశ్మాణి పాస్‌బుక్ 1 అవకాశం కలిగి వున్నది మరియు 40,000 బహుమతులకుపైగా గెలుపొందడానికి 75 అవకాశాలు వున్నాయి. మరియు - లేదా మీ సొమ్ము వాపసు పొందుతారు.

మా 16వ పరాశ్మాణి గ్రూపులో చేరేందుకు హూర్తిస్కీముకుగాను మొదటిసారి మొదటి నెలకు మీరు రు. 22/- లు ఆ తర్వాత రు. 19/- లు 10 మాసములపాటు మరియు 21 వ మాసముకు రు. 19/- లు మాత్రము పంపండి. లేదా పూర్తి చెల్లింపు సభ్యత్వం కొరకు రు 368/- (ఒకేసారి) చెల్లించి ఆపిల రూపాయలు గెలుపొందండి మరియు ఏ డ్రా లేకుండానే స్కీంలో చివరన రు 100/- స్పెషల్ బోనసుగా పొందండి.

మీ బహుమతులు (మూడండి)

ఒక బహుమతి	రు.	1,00,000/-
రెండు బహుమతులు	రు.	50,000/-
అయిదు బహుమతులు	రు.	25,000/-
అరు బహుమతులు	రు.	10,000/-
పదహారు బహుమతులు	రు.	5,000/-
పదహారు బహుమతులు	రు.	3,500/-

మరియు 40,000/-లకుపైగా ఇతర బహుమతులు.



.....ఈ కూపను కత్తిరించి పంపండి.....

AJ/V

మొదటినెల రు. 22/-అపైన 10 నెలలు రు.19/- చొప్పున లేదా పూర్తి చెల్లింపు సభ్యత్వము కొరకు రు. 368/-లు పంపుతున్నాను. నాకిష్టమైనంపంపు పాస్ బుక్ మరియు 16" హ్యాండ్‌బ్యాగ్ పంపండి.

పేరు _____

చిరునామా _____

గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రైవేట్ లిమిటెడ్, 518, కల్యాణదేవి రోడ్, ఎడ్వర్డు సినిమా తర్వాత, బొంబాయి-400002. బి310605-310533

ఆఫీసు కొట్వాల్ బిల్డింగ్, బీసెంటురోడ్, గాంధీనగర్, విజయవాడ-3 (520003)

శ్రీ మోహన్‌లాల్ జోషి కాలధర్మం

రాజకోట, ఫిబ్రవరి 4— మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికాలో వున్న కాలంలో ఆయనకు అత్యంత ఆత్మీయుడుగా, సహచరుడుగా వున్న శ్రీ మోహన్‌లాల్ జోషి కడచిన వారం రాజకోటలో తన 98వ ఏట మరణించారు.

దక్షిణాఫ్రికాలో మహాత్మా గాంధీ నిర్వహించిన ఉద్యమాలలో శ్రీ జోషి చురుకుగా పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికాలో గడపిన కాలంలో ఆయన జీవితానికి సంబంధించిన విలువైన వివరాల డాక్యుమెంట్లు అనేకం శ్రీ జోషి వద్ద వున్నాయి

శ్రీ నిక్సన్ కోర్కె

న్యూయార్క్, ఫిబ్రవరి 4— అమెరికాకు, చైనాకుమధ్య 25 సంవత్సరాలపాటు కొనసాగిన వైరుధ్యాన్ని యుద్ధానికి స్వస్తి చెప్పి సాధారణ సంబంధాలు అభివృద్ధి చెందే నూతన శకాన్ని ప్రారంభించినమాదిరి ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగుకు రాయబారిగా వెళ్ళాలని ఆకాంక్షిస్తున్నట్టుతన స్నేహితులకు చెప్పారని విన్న "టైమ్" పత్రిక వెల్లడించింది.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ.

కావలెను

లెక్చరర్‌లో జూనియర్ లెక్చరర్ తాత్కాలిక (ఏప్ పేకెన్సీ) ఉద్యోగమునకు I లేదా II క్లాసు (50%) యం.యస్సి.. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు 10-2-75 తేదీలోపు కొరబడుచున్నవి. దరఖాస్తు కాపీ ఒకటి జిల్లా విద్యాశాఖాధికారి, కృష్ణాజిల్లా, మచిలీపట్టణం వారికి పంపాలి. అభ్యర్థులు 12-2-75 తేదీ మధ్యాహ్నం గం. 2-00 లకు గుడివాడ కరన్ టాకీస్‌లో జరుగు ఇంటర్వ్యూకు హాజరుకాగోరుచున్నారు.

సెక్రటరీ & కరస్పాండెంట్.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
అనంతపురం సర్కిల్, అనంతపురం

చిట్ టెండరు నోటీసు

నెం. DB/D. 4/నెం. 284 M. dated 27-1-1975.

దిగువ తెలియపర్చబడిన పని కొరకు సీలువేసిన టెండర్లు క్లాసు I & II రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి 11-2-1975 తేదీ మ॥ గం॥ 3.00ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి. అనంతపురం సర్కిల్, అనంతపురం వారిచే తీసుకోబడును.

పనియొక్క పేరు : "కర్నూలు జిల్లా, అళ్ళగడ్డ తాలూకా పట్టణంవద్ద చెరువు (V) సమీపమున భవినాశి నదిపై రిజర్వాయరు ఏర్పాటుచేయుట"

సబ్ వర్కు:- "బండ్, హెడ్ స్లూయిస్ అండ్ చానల్" (మిగిలిన పని)

ఎర్నెస్టు మనీ డిపాజిట్..రు. 28000/-(ఇరువది ఎనిమిదివేల రూపాయలు మాత్రం)

పనిపూర్తిచేయు కాలము.....	18 నెలలు
కంట్రాక్టు తరహా——	లంప్ సం
దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ——	4-2-1975
ఈ ఆఫీసులో టెండరు షెడ్యూళ్ల లభించుకాలము	5-2-75 నుంచి 10-2-75 వరకు

టెండరు షెడ్యూలు ఖరీదు (ఎట్టి వరిష్టిక్షులోనూ వాపసు ఇవ్వబడదు)

1. టెండరు షెడ్యూలు ఖరీదుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. బి. డివిజన్, నంద్యాల వారిపేర "884 Cash Remittances and adjustments between Officers rendering accounts the same A. G/A.O. 2 Public works Remittances 111 O R" హెడ్ ఆఫ్ అక్కౌంటుకు రు. 40/- (నలభై రూపాయలు మాత్రమే) లకు చలాను.
2. "040 జనరల్ సెర్వీస్ టాక్స్‌పైగా రు. 1-70 (ఒక రూపాయి డెబ్బై పైసలుమాత్రము) లకు చలాను".

1 టెండరు షెడ్యూలుకు పంపుకొనే ప్రతి అభ్యర్థనంతోపాటు పైనపేర్కొనబడిన క్లాసులో కంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందినట్టు దాఖలా.

2. టెండరు షెడ్యూలులోని ఆఫీసు నుండి స్వయంగా లేక వారియొక్క అథరైజ్డు ఏజెంట్ల ద్వారా పొందవచ్చును. టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా పొందగోరువారు పోస్టేజి చార్జీలుగా రు. 4/- (నాలుగు రూపాయలు మాత్రమే) టెండరు షెడ్యూలు ఖరీదులోపాటు కలిపి చెల్లించాలి.

ఫర్ సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి
అనంతపురం సర్కిల్, అనంతపురం.

శ్రీమతి మాదిరెడ్డి సులోచనారాణి మహత్తర నవల 'అంతం చూసిన అసూయ'!
శ్రీ కె. హేమాంబరధరరావు అపురూప చిత్రీకరణ! మీ అభిమాన తారలంతా పాల్గొన్న అపూర్వ చిత్రం!.....

ఫిబ్రవరి 7 విడుదల! ఉదయం ఆటతో

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్.... పరివర్తన
నిర్మాత-దర్శకుడు కె. హేమాంబరధరరావు
పూర్ణాంబిత్

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి ఎరువు నూ-స్పార్టిన్

మొక్కల రోగ నిరోధక శక్తిని వృద్ధి చేస్తుంది! పువ్వులను, పిందెలను రాలిపోకుండా కాపాడి, పంట దిగుబడిని అధికం చేస్తుంది! ప్రతి పైరుకు అధిక దిగుబడికోసం వాడండి నూ-స్పార్టిన్!

తయారు చేయువారు: స్వాతి ఇండస్ట్రీస్ (P) LTD బొంబాయి

స్వాతి సేల్స్ కార్పొరేషన్
శాస్త్రి స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ-3

వివరములకు....

అత్యంత ఆధునిక షోరూమ్ నవీన షోరూమ్‌కు ఇవే మా శుభాకాంక్షలు
ఫోను : 74264
శ్రీ జయలక్ష్మి వస్త్రాలయం
వస్త్రలత-122. విజయవాడ.

నవీన షో రూమ్ ప్రారంభోత్సవ సందర్భముగా
మా శుభాకాంక్షలు
ఫోన్ : 77806
వాగిచర్ల శ్రీరాములు అండ్ బ్రదర్సు,
శ్రీరామా శిల్కు హౌస్,
వస్త్రలత 72. విజయవాడ-1

నవీన షో రూమ్‌కు మా శుభాభినందనలు
ఫోన్: 74970 రెసి : 75606
★
పార్వతి శిల్కు హౌస్
బీసెంటు రోడ్డు : : విజయవాడ-2.

నవీన షో రూమ్‌కు ఇవే మా మనఃపూర్వక శుభాకాంక్షలు
ఫోన్ : 74310
తొండెపు సీతారామాంజనేయులు & కంపెనీ
(సన్ ఆఫ్ చిన రామయ్య)
వస్త్రలత—90. విజయవాడ—1

నవీన షోరూమ్ సంపూర్ణాభివృద్ధి ఆశిస్తూ
ఫోన్ : 76980.
★
లవ్‌లీ షో రూమ్
బీసెంటు రోడ్, విజయవాడ-2

విజయవాడలో అధునాతనషోరూమ్! ఫోన్. 76393
నేడే ప్రారంభం! నవీన షోరూమ్
బీసెంట్‌రోడ్ గవర్నర్‌పేట విజయవాడ.2

విజయవాడలో నూతన, అధునాతన వస్త్రాలయం
నవీన షో రూమ్
అందంలో, ఆకర్షణలో, ఫ్యాషన్‌లో కొత్తదనం కోరే మహిళలకు, పురుషులకు, యువతీ యువకులకు నవ్యత నందించే వస్త్రాలయం. కొత్తదనం అభిలషించే వారికి
శుభవార్త! సంతోషవార్త!!

మొన్నజరిగిన మహాసభ సందర్భంగా జన మహర్షవంగా మారిన విజయవాసను చూసిన వారికి ఈ నగరం ఎంత పంచలనాత్మకమైనదో బోధపడకమానదు. ఇటీవల ఈ పట్టణం సర్వ విధాల అభివృద్ధి పొందినది. రాజధాని భాగ్యనగరం తర్వాత రాష్ట్రంలో మహానగరం విజయవాడేనని నిరూపించుకొంది.

నగరంలో ఎన్నో కళాశాలలు, పాఠశాలలు, సినిమాలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమాగారాలు ఏదో ఒకటి కొత్తగా నెలకొనని రోజేలేదు. పట్టణంలో ప్రజల సంఖ్య పెరిగింది. పరిసర గ్రామాలనుంచి నిత్యం వ్యాపారంకోసం, కోర్టు పనుల కోసం, చదువుకోసం, ఉద్యోగాల కోసం వచ్చిపోయేవారిసంఖ్యవేలలో ఉంటున్నది.

కాలానుగుణంగా ప్రజల అభిరుచులు మారడం సహజం, అధునాతన ఫ్యాషన్ల కోసం—అందచందాలు వెలయించే ఉడుపులు ధరించాలనే ఉత్కంఠత హెచ్చింది. నిత్యనూతనత్వం కోసం మానవుని తపన ఆగద్విదితంగదా!

తనకనే నవ్యతకు, నాణ్యతకు, అందరి అభిరుచులకు ప్రతిరూపంగా విజయవాడలో "నవీన" షో రూమ్‌ను నేడు ప్రారంభిస్తున్నాము.

పట్నికకు, సొగసైన 'సమూనాలకు పేరుపొందిన దాంబే డయింగ్, మహత్ లాల్, గ్వాలియర్, ఇటావ్ ఫ్లై, హార్వే మిల్లుల వస్త్రాలను తెప్పించినాము.

పురుషులకు, యువకులకు—రకరకాల రంగులలో టెరిన్, టెరికాట్, రేయాన్, టెరెన్ సూటింగులు—

స్త్రీలకు—అందాలుచిందే సైలాన్, సైలక్స్, టెర్లిన్, టెరికాట్, జపాన్, సిల్క్, చినాన్, తారెట్—సిల్కు-ప్రింటెడ్ ఫుల్ వాయిలు హాఫ్ వాయిలు రకాలను—బిడ్డలకు స్కర్ట్స్‌కు, చక్కని పాప్లిన్స్‌ను గృహాలంకరణకు అనువైన డోర్, విండోకర్టెన్ క్లాత్‌ను-ఇంకాఎన్నో తెప్పించినాము. సరసమైన ధరలకు అందజేస్తాము.

ఫ్యాషన్ వస్త్రాలకు ప్రత్యేకత సంతరించుకున్న మా షోరూమ్‌కు ఒకసారి దయచెయ్యండి. ఎల్లప్పుడు-ఎల్లరకు మా సుస్వాగతము!

మనిషికి కావలసిన ప్రధానావసరాలు రెండు. బట్ట రెండింటికోసం ఈ రెండవ అవసరం తీర్చడానికి మేము చేస్తున్న కృషికి సదా మీ ఆదరాభిమానాలను ఆకాంక్షించే—

నవీన షోరూమ్ నిర్వాహకులు.
వాగిచర్ల శ్రీరాములు & కంపెనీ.

నవీన షో రూమ్ సంపూర్ణాభివృద్ధిని సదా వాంఛిస్తూ
★
ఫోన్. షాపు : 73146-73399
నాడార్స్ కాఫీ & జనరల్ స్టోర్స్
బీసెంటు రోడ్, విజయవాడ-2

నవీన షో రూమ్‌కు సంపూర్ణాభివృద్ధి సదావాంఛిస్తూ
ఫోన్. 74778 రెసి. 76523
వాగిచెర్ల సుబ్బారాయుడు అండ్ సన్స్
ఐరన్ అండ్ హార్డువేర్ మర్చంట్సు
శోభనాద్రివీధి, విజయవాడ-1

నవీన షో రూమ్ సంపూర్ణాభివృద్ధి ఆశిస్తూ
★
ఫోన్: 74947
అలంకార్ కాఫీ & ఫ్యాన్సీ స్టోర్స్,
కౌతా బిల్డింగ్స్, బీసెంటు రోడ్డు.
విజయవాడ-2

నూతన వ్యాపార సంస్థ నవీన షోరూమ్ కివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఫోను : 77877, 61010
గణేశ్ స్టీల్ ట్రేడర్స్
ఐరన్ అండ్ హార్డువేర్ మర్చంట్సు
వర్రె రామన్నవీధి, విజయవాడ-1.

నూతన షోరూమ్‌కు ప్రారంభోత్సవ శుభ సమయాన
ఇవే మా శుభాకాంక్షలు
O. K. Saree Centre
31. Matha Cloth Market, Paltan Road.
BOMBAY-1.

నవీన షోరూమ్‌కు
మా శుభాభినందనలు
★
P. GurunadhaRao & Co,
76-86 old Hunuman lane, 1st Floor Room No. 22
BOMBAY-2.
ఫోను : 315787

నవీన షో రూమ్‌కు
మా శుభాకాంక్షలు
★
N. Vensimal & Co, Pvt. Ltd.
Shahvir Building, Picket Road,
BOMBAY-2.

నవీన షో రూమ్
సంపూర్ణాభివృద్ధి ఆశిస్తూ!
★
Geeta Textiles,
354, Goverdhan Galli, M. J Market,
BOMBAY-2.

నవీన షోరూమ్‌కు మా శుభాకాంక్షలు
ఫోన్ : 73838
శ్రీ చాముండి కాఫీ అండ్ జనరల్ స్టోర్సు
బీసెంటు రోడ్డు : : : : విజయవాడ-2

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao